1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 228 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 16 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 228 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 16 July 2025 PAGES : 8 PRICE : 3/-


# సీమకు జలసిరులు...

## ఈ నెల 17న నీటిని విడుదల చేయనున్న చంద్రబాబు



**హంద్రీనీవా ఫేజ్-1 కాలువల సామర్థ్యం పెంపు**

**శరవేగంగా పనులు పూర్తి**

**100 రోజుల్లోనే కాలువ విస్తరణ**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 15)**

హంద్రీనీవా ఫేజ్-1 కాలువల సామర్థ్యం పెంపుతో రాయలసీమలో తాగు, సాగునీటి కష్టాలు తీరనున్నాయి. కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే ఈ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి చరిత్ర సృష్టించింది. కూటమి ప్రభుత్వం తీసుకున్న వేగవంతమైన నిర్ణయాలు, చూపిన చొరవ ఫలితంగా రాయలసీమకు జలసిరులు అందనున్నాయి. హంద్రీనీవా ఫేజ్-1 కాలువల విస్తరణ పనులు విజయవంతంగా పూర్తి కావడంతో సీమ జిల్లాలు సస్యశ్యామలం అయ్యేందుకు మార్గం సుగమం అయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 17వ తేదీన నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద విస్తరణ పూర్తైన హంద్రీనీవా కాలువకు నీటిని విడుదల చేయనున్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా వంద రోజుల్లోనే ఈ కాలువ విస్తరణ పనుల లక్ష్యాన్ని పూర్తి చేసింది. పరుగులు తీసిన ప్రాజెక్టు పనులు రూ.696 కోట్లతో చేపట్టిన ఈ విస్తరణ పనులతో హంద్రీనీవా ఫేజ్-1 కాలువ ప్రవాహ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరిగింది. రాయలసీమకు తాగు, సాగునీరు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫేజ్-1, -మిగతా 2లో

## రూ. లక్ష కోట్ల పెట్టుబడులకు 95 సంస్థలు ముందుకువచ్చాయి

**ఏపీలో రాబోయే నాలుగేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు**

**అధికారులకు మంత్రి నారా లోకేశ్ దిశానిర్దేశం**

**సంస్థలు త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచన**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 15)**

ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే నాలుగేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ద్వారా 10 లక్షల ఉద్యోగాలను సృష్టించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ లక్ష్యాన్ని ప్రకటించారు. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, జీసీసీలు, డేటా సెంటర్ల స్థాపనకు ఇప్పటివరకు 95 ప్రముఖ సంస్థలు రూ. లక్ష -మిగతా 2లో



## నేను ప్రమాణం చేస్తా... పేర్ని నాని కూడా చేస్తారా?

**పేర్ని నానిపై మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్**

**తానే ఇసుక అక్రమాలకు పాల్పడలేదని స్పష్టీకరణ**

**మంత్రిగా ఉన్నప్పుడు పేర్ని నాని భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపణ**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 15)**

మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పేర్ని నానిపై కూటమి మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో పేర్ని నాని రవాణా శాఖ మంత్రిగా, కొడాలి నాని పౌరసరఫరాల శాఖ మంత్రిగా భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అమాయకుల పేర్ల మీద కోట్ల రూపాయలు దండుకున్నారని అన్నారు. పైగా నేను ఇసుక అక్రమాలకు పాల్పడ్డానంటూ ఆరోపణలు చేస్తున్నారని, దీనిపై ప్రమాణం చేసేందుకు తాను సిద్ధంగా -మిగతా 2లో



## ఏదో ఒకటి చేయాల్సిందే.. సోషల్ మీడియా అభ్యంతరకర పోస్టులపై సుప్రీం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 15)**

సోషల్ మీడియాలో కొందరు యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారని సుప్రీం కోర్టు (%ఐతిచీజీలిలీలి ౖలితిజీశీ%) ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి పోస్టుల కట్టడికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయని మండిపడింది. ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో తనపై నమోదైన కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని -మిగతా 2లో



## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సీఎం చంద్రబాబు భేటీ

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 15)**

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సుమారు 40 నిమిషాలపాటు కొనసాగిన ఈ సమావేశంలో పలు అంశాలను కేంద్రమంత్రికి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. తెదేపా సీనియర్ నేత అశోక్ గజపతిరాజును గోవా గవర్నర్‌గా నియమించిన నేపథ్యంలో అమిత్‌షాకు సీఎం థాంక్స్ చెప్పారు. వైకాపా హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో గాడిలో పెడుతున్నామని అమిత్‌షాకు చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరపున మరింత సహకారం అందించాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని -మిగతా 2లో



## పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం: సీఎం చంద్రబాబు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 15)**

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పారు. 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారని గుర్తుచేశారు. దిల్లీలో నిర్వహించిన లెక్చర్ సిరీస్ ఆరో ఎడిషన్ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ' అంశంపై ఆయన మాట్లాడారు. "దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది ఆయనే. లైసెన్స్‌రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు. 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో పీవీ మంచి విధానాలను అమలు చేశారు. ఆయన ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయి. పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం వచ్చింది. మైనారిటీ ప్రభుత్వంలోనూ పీవీ చాలా లౌక్యంగా వ్యవహరించారు. పీవీ తెచ్చిన సంస్కరణలను వాజ్‌పేయీ కొనసాగించారు. వాజ్‌పేయీ హయాంలో హైవేలు, విమానాశ్రయాలు, పోర్టులు వచ్చాయి. 2014లో మోదీ ప్రధాని అయిన తర్వాత ఆయన కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. మోదీ హయాంలో భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోంది. అనేక దేశాలతో ఆయన మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్ పేరుతో ముందుకెళ్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

## విజయగర్వం తలకెక్కించుకోవద్దు.. పార్టీ నేతలకు శిందే వార్నింగ్

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 15)**

ఆహారం సరిగా లేదనే విషయంపై క్యాంటీన్ సిబ్బందితో శివసేన వర్గం ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ ఘర్షణకు దిగిన ఘటన తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై తాజాగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే స్పందిస్తూ.. కార్యకర్తలను హెచ్చరించారు. కోపాన్ని అదుపులో పెట్టుకోవాలని, విజయాన్ని తలకెక్కించుకోవద్దని సూచించారు.

దాదర్‌లో జరిగిన ఓ సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి శిందే మాట్లాడినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. 'ఇటీవల కొన్ని ఘటనలు చోటుచేసుకున్నాయి. ఏది జరిగినా ప్రజలు మీపై కాకుండా నా వైపే వేలు చూపిస్తున్నారు. ఎమ్మెల్యేల ప్రవర్తన గురించి ప్రశ్నిస్తున్నారు. పార్టీ నేతలంతా నా కుటుంబంతో సమానం. అనవసరమైన విషయాల జోలికి వెళ్లొద్దు. తక్కువ మాట్లాడి ఎక్కువ పనిచేయండి. ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకత కారణంగా కొందరు -మిగతా 2లో



## మద్యం కేసు.. వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 15)**

మద్యం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి కి హైకోర్టు లో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసులో మిథున్‌రెడ్డి ఏ4 నిందితుడిగా ఉన్నారు.

రాష్ట్రంలో మద్యం ఆర్డర్లు, సరఫరా వ్యవస్థ గతంలో ఆన్‌లైన్ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఉండేదని, వైకాపా ప్రభుత్వ హయాంలో దానిని మాన్యువల్ విధానంలోకి తీసుకురావడంలో ఆ పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి (ఏ4) కీలక పాత్ర పోషించారని సీఐడీ/సిట్ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా హైకోర్టులో గురువారం వాదనలు వినిపించారు. తద్వారా లావాదేవీలను తన నియంత్రణలోకి తీసుకున్నారన్నారు. ముడుపులు అందిన కంపెనీలకే మద్యం సరఫరా అనుమతులిచ్చారని తెలిపారు. మద్యం కుంభకోణం ద్వారా ఖజానాకు రూ.3,500 కోట్ల నష్టం జరిగిందన్నారు. ఆ సొమ్మును మళ్లించడంలో మిథున్‌రెడ్డి పాత్ర కీలకమని చెప్పారు. ఈ కుంభకోణానికి వ్యూహరచన, అమలులో మిథున్‌రెడ్డి 'మాస్టర్ మైండ్' అంటూ సాక్షులు వాంగ్మూలం ఇచ్చారని, అందుకు ఆధారాలు లభించాయని తెలిపారు. ఎంపీ పదవిని దుర్వినియోగం చేశారని.. దర్యాప్తునకు -మిగతా 2లో

## ఏబీవీపై తదుపరి చర్యలను ఉపసంహరించిన రాష్ట్ర ప్రభుత్వం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 15)**

విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుపై తదుపరి చర్యలను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఏసీబీ కేసులకు సంబంధించి తదుపరి చర్యలను ఉపసంహరిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఏబీవీపై గత ప్రభుత్వం నమోదు చేసిన కేసులు, ఛార్జిషీట్లను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇంటెలిజెన్స్ డీజీగా ఉన్న సమయంలో ఏబీవీపై వైకాపా ప్రభుత్వం పలు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే.



## జగన్‌ను కలిసిన కరేడు గ్రామ రైతులు... భూసేకరణను అడ్డుకోవాలని వినతి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 15)**

నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో తమ సారవంతమైన భూములను ఇండోసోల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించడాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న రైతులు మంగళవారం నాడు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌ను కలిశారు. సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండే తమ సంత భూములను సోలార్ పరిశ్రమకు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని కోరుతూ జగన్‌కు వినతిపత్రం అందజేశారు.

రైతుల సమస్యలను సావధానంగా విన్న జగన్, అన్నదాతలకు వైసీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి తరఫున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, భూముల పరిరక్షణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జగన్ ఇచ్చిన -మిగతా 2లో



# సీమకు జలసిరులు...

## ఈ నెల 17న నీటిని విడుదల చేయనున్న చంద్రబాబు

ఫేజ్-2 కాలువ పనులను పరుగులు పెట్టించారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి పనులను వేగవంతం చేశారు. ప్రస్తుతం ఫేజ్-1 కాలువ విస్తరణతో అదనంగా 1,600 క్యూసెక్కుల నీటిని తరలించే అవకాశం ఏర్పడింది. దీనితో జీడిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి సామర్థ్యంతో నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లోని ఆయకట్టుకు సాగునీరు, 33 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందనుంది.

**12 ఏళ్ల తర్వాత 40 టీఎంసీల వినియోగం**

మల్యాల నుంచి జీడిపల్లి వరకు 216 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు పూర్తి కావడంతో జీడిపల్లి, కృష్ణగిరి, పత్తికొండ, గాజులదిన్నె సహా రాయలసీమ జిల్లాల్లోని స్థానిక చెరువులను కూడా నీటితో నింపనున్నారు. దీంతో సీమ జిల్లాల్లో భూగర్భజలాలు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. గతంలో హంద్రీనీవా ఫేజ్-1 కాలువ పూర్తి సామర్థ్యం 2,200 క్యూసెక్కులు మాత్రమే ఉండటంతో కేవలం 1-2 సార్లు మాత్రమే వరద సమయంలో 40 టీఎంసీల నీటిని వినియోగించుకున్నారు. ఇప్పుడు కాలువల సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరగడంతో, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం మేరకు 40 టీఎంసీల వరద జలాలను ఈ ఏడాదిలో రాయలసీమ జిల్లాలకు వినియోగించుకునే అవకాశం కలిగింది. నెలకు దాదాపు 4.27 టీఎంసీల చొప్పున నాలుగు నెలల వరద కాలంలో అదనంగా 17.10 టీఎంసీల నీటిని తీసుకునే అవకాశం ఈ విస్తరణ పనుల ద్వారా ఏర్పడింది.

హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు కేటాయించిన 40 టీఎంసీల నీరు కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల తాగు, సాగునీటి కష్టాలను తీర్చనుంది. హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్-1 ద్వారా నంద్యాల జిల్లాలో 2,906 ఎకరాలు, కర్నూలు జిల్లాలో 77,094 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందనుంది. ఫేజ్-2 ప్రాజెక్టులో భాగంగా అనంతపురం జిల్లాలో మరో 2.27 లక్షల ఎకరాలు, కడప జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1.40 లక్షల ఎకరాల మేర ఆయకట్టుకు నీరు అందనుంది. మొత్తంగా ఫేజ్-1, ఫేజ్-2 ద్వారా 6 లక్షల పైచిలుకు ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందనుంది.

**కూటమి ప్రభుత్వంతోనే మళ్లీ పనులు**

2014-19 మధ్య రూ.4,317 కోట్లతో పాలనానుమతులు ఇచ్చిన అప్పటి టీడీపీ ప్రభుత్వం హంద్రీనీవా కాలువల విస్తరణ పనులను 47 శాతం మేర పూర్తి చేసింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, 2025 ఏప్రిల్‌లో మొదలైన విస్తరణ పనులు కేవలం వంద రోజుల్లో పూర్తయ్యాయి. తదుపరి ఫేజ్-2 పనులను కూడా ఈ నెలాఖరుకు పూర్తి చేసి పుంగనూరు, కుప్పంలోని చివరి ఆయకట్టుకు కూడా నీరు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మొత్తం ప్రాజెక్టు కోసం రూ.3,890 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తి కావడంతో రాయలసీమలో తాగు, సాగునీటి సమస్యలు పరిష్కారమై, ప్రాంతం అభివృద్ధి పథంలో పయనించేందుకు ఇది ఒక ముందడుగు అని చెప్పవచ్చు.

# రూ. లక్ష కోట్ల పెట్టుబడులకు 95 సంస్థలు ముందుకువచ్చాయి

కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని మంత్రి తెలిపారు. ఈ సంస్థలు త్వరితగతిన తమ యూనిట్లను ఏర్పాటు చేయడానికి అవసరమైన అనుమతులు, ఇతర సౌకర్యాలను కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలకు విశాఖలో ఇప్పటికే భూకేటాయింపులు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించగా, ఈ సంస్థలు త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని లోకేశ్ సూచించారు.ఇటీవలి బెంగళూరు పర్యటనలో ఏఎన్ఎస్ఆర్, సత్వ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు ఎంఓయూలు కుదుర్చుకున్నాయని, వీటి ద్వారానే యువతకు 35,000 ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎంఓయూలు చేసుకున్న సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ యూనిట్లు ఏర్పాటు చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే చిన్న సంస్థల కోసం 26 జిల్లా కేంద్రాల్లో కో-వర్కింగ్ స్పేస్‌లను సిద్ధం చేయాలని ఆయన సూచించారు.

**త్వరలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం**

రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలు, స్టార్టప్‌ల ప్రోత్సాహానికి తలపెట్టిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. దీంతో పాటు విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో ప్రాంతీయ స్పోక్స్

## మొదటి పేజీ తరువాయి

కేంద్రాలను కూడా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి టీసీఎస్, ఎల్ అండ్ టీ, ఐబీఎంల భాగస్వామ్యంతో కంపెనీ ఏర్పాటైందని, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులు దృష్టిసారించాలని అన్నారు.

కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 400 ఎకరాల్లో నిర్మించదలపెట్టిన డ్రోన్ సిటీని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన ఎకో సిస్టమ్ కల్పించాలని అధికారులను ఆదేశించారు. బుడమేరు వరదల సమయంలో డ్రోన్‌ల సేవలు ఎంతగానో ఉపకరించాయని, వ్యవసాయం, పోలీసింగ్, వాతావరణం తదితర శాఖల్లో డ్రోన్‌ల వినియోగంపై నెలకు ఒక జిల్లాలో ఈవెంట్లు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని సూచించారు.

**మనమిత్ర సేవలు మరింత సులభతరం**

పౌరసేవల్లో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మరింత విస్తృతపరచాలని మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. మొత్తం 702 సేవలలో 535 సేవలను ఇప్పటికే మనమిత్ర ద్వారా అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు తమకు అవసరమైన సర్టిఫికెట్ల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి చెక్ పెట్టాలని, కుల ధృవీకరణ పత్రంతో సహా విద్యాసంబంధిత అన్ని రకాల సర్టిఫికెట్లు బ్లాక్ చైన్‌తో అనుసంధానం చేసి మనమిత్ర ద్వారా సులభతరంగా పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

రాష్ట్రంలోని 45,000 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి స్కూలుకు ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి వంటి ఎయిర్‌పోర్టుల్లో అంతరాయం లేని ఫోన్ కనెక్టివిటీకి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఐటీ అండ్ సీ స్పెషల్ సెక్రటరీ సుందర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిశోర్, ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ సాయికాంత్ వర్మ, ఆర్టీజీఎస్ సీఓ ప్రకార్ జైన్, ఏపీటీఎస్ ఎండీ సూర్యతేజ, తదితరులు పాల్గొన్నారు.

# నేను ప్రమాణం చేస్తా... పేర్ని నాని కూడా చేస్తారా?

ఉన్నానని, మరి పేర్ని నాని కూడా ప్రమాణం చేసేందుకు సిద్ధమేనా అని కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. చివరికి కులాల మధ్య, కుటుంబాల మధ్య చిచ్చు పెట్టే స్థాయికి పేర్ని నాని దిగజారారని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచేందుకు దొంగ పట్టాలు పంపిణీ చేసింది ఎవరు? అని నిలదీశారు. పేర్ని నాని బందరుకే కాదు... మన రాష్ట్రానికే పెద్ద పిచ్చోడు అంటూ ఎద్దేవా చేశారు.

# ఏదో ఒకటి చేయాల్సిందే.. సోషల్ మీడియా అభ్యంతరకర పోస్టులపై సుప్రీం

కార్టూనిస్టు హేమంత్ మాలవీయ వేసిన పిటిషన్‌పై విచారణ సమయంలో సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయవద్దని హెచ్చరిస్తూ.. కార్టూనిస్టు హేమంత్ మాలవీయకు అరెస్టు నుంచి సుప్రీం కోర్టు రక్షణ కల్పించింది. అయితే ఇదే విధంగా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులను షేర్ చేస్తే..చట్టంప్రకారం అతడిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రానికి ఉందని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది.

ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో కార్టూనిస్టు హేమంత్ మాలవీయపై న్యాయవాది, ఆర్ఎస్ఎస్ కార్యకర్త వినయ్ జోషి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయ్యింది. మాలవీయ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన విషయాలను అప్‌లోడ్ చేయడం ద్వారా హిందువుల మతపరమైన మనోభావాలను దెబ్బతీశారని జోషి ఆరోపించారు. ఈ కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ.. హేమంత్ మాలవీయ మధ్యప్రదేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానం దానిని తోసిపుచ్చడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు.

# విజయగర్వం తలకెక్కించుకోవద్దు.. పార్టీ నేతలకు శిందే వార్నింగ్

మంత్రులు పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఈ సొంత కుటుంబసభ్యులపై చర్యలు తీసుకోవడం నాకు ఇష్టం లేదు. కానీ, అలా జరిగేలా చేయొద్దు. మీ అందరి నుంచి క్రమశిక్షణ, జవాబుదారీతనాన్ని ఆశిస్తున్నా.నేను ఒక యజమానిలాగా ప్రవర్తించను. నాకు కోపం రాదు. పార్టీ కార్యకర్తలా మాత్రమే ఉంటా.. మీరూ అలాగే ఉండండి. విజయగర్వాన్ని తలకెక్కించుకోవద్దు. మీరు ఎన్ని పదవులు నిర్వర్తించినా.. ముందు కార్యకర్త అనే విషయం గుర్తుంచుకోండి. చాలా తక్కువ సమయంలోనే మనం ఎంతో సాధించాం. ప్రజలు మనతో ఉన్నారు. అది తట్టుకోలేని కొందరు మనల్ని కించపరిచేందుకు ప్రయత్నిస్తున్నారు. అప్రమత్తంగా ఉండండి. రానున్న రోజుల్లో మనకు మరిన్ని పరీక్షలు ఎదురవుతాయి. ప్రజా జీవితం క్రమశిక్షణ కోరుతుంది. దాన్ని నిలబెట్టుకోవాలి' అని పేర్కొన్నారు. గతంలో ఇదే ఘటనపై శిందే స్పందిస్తూ.. తాను హింసకు మద్దతు ఇవ్వనని పేర్కొన్నారు. అయితే, ఇబ్బందులు ఏమైనా ఎదురైతే చట్టపరమైన చర్య తీసుకునే హక్కు వ్యక్తులకు ఉందన్నారు.

మహారాష్ట్రలో అసెంబ్లీ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో ముంబయిలోని ప్రభుత్వ ఆకాశవాణి అతిథిగృహంలో బుల్దానా ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ బస చేశారు. ఈ క్రమంలో ఆయన ఫుడ్ ఆర్డర్ చేశారు. తనకు ఇచ్చిన పప్పు దుర్వాసన వస్తోందని.. వెంటనే క్యాంటీన్ వద్దకువెళ్లి అక్కడి సిబ్బందితో వాదనకు దిగారు. వేలాది మంది ఆరోగ్యంతో క్యాంటీన్ నిర్వాహకులు చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. అక్కడితో ఆగకుండా క్యాంటీన్ నిర్వాహకుడిపై దాడి చేశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అయ్యాయి. దీనిపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందిస్తూ.. ఎమ్మెల్యే చర్య ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు.

# జగన్‌ను కలిసిన కరేడు గ్రామ రైతులు... భూసేకరణను అడ్డుకోవాలని వినతి

హామీతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

కరేడు గ్రామ రైతులు గత కొంతకాలంగా తమ భూములను ఇండోసోల్ పరిశ్రమకు కేటాయించడంపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే భూసేకరణ నోటిఫికేషన్ ఇవ్వడంతో వారు భగ్గుమన్నారు. అప్పటినుంచి వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే వారు జగన్ ను కలిశారు. జగన్ ను కలిసిన సమయంలో రైతుల వెంట కందుకూరు అసెంబ్లీ స్థానం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కూడా ఉన్నారు.

ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడారు. "రెండు మూడు నెలలుగా ఈ భూముల గురించి రైతులు పోరాడుతున్నారు. ఏడాదికి రెండు పంటలు పండే భూములు వారి నుంచి లాక్కునే ప్రయత్నం జరుగుతుంది. రైతులు తమ గోడు జగన్ గారిని కలిసి చెప్పుకున్నారు. ఇండోసోల్ కంపెనీకి మా ప్రభుత్వ హయాంలో మరో చోట భూములు కేటాయించాం. కానీ మేం కేటాయించిన చోట కాకుండా, ఇండోసోల్ కంపెనీకి ఈ కూటమి ప్రభుత్వం కరేడు వద్ద భూములు కేటాయించింది. దీనిని మేం వ్యతిరేకిస్తాం అని జగన్ గారు చెప్పారు. ఇది అన్యాయమన్నారు. రైతులను ఇబ్బంది పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సారవంతమైన భూములు రైతులకే చెందాలి కానీ, ఇలాంటి భూములు ఇవ్వకూడదన్నారు. సాగుకు నిరుపయోగం అయిన భూములు ఇస్తే ఎలాంటి అభ్యంతరం లేదని జగన్ గారు చెప్పారు" అని వివరించారు.

# మద్యం కేసు.. వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

సహకరించడం లేదని వివరించారు. మిథున్‌రెడ్డికి నేర చరిత్ర ఉందని, ఆయనపై 8 కేసులు నమోదయ్యాయని చెప్పారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేయాలని కోరారు. మిథున్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానంతో పిటిషనర్‌కు సంబంధం లేదని వాదించారు. షరతులతో ముందస్తు బెయిలివ్వాలని కోరారు. ఇటీవల వాదనలు ముగించిన హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. ఈ నేపథ్యంలో మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ మంగళవారం తీర్పు వెలువరించింది.

# కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సీఎం చంద్రబాబు భేటీ

ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టును రూ.82వేల కోట్లతో ప్రతిపాదించినట్లు తెలిపారు. గోదావరి మిగులు జలాలను వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందన్నారు. ఏపీ ఎదుర్కొంటున్న నష్టంపై ఆర్థిక సంఘానికి నివేదించినట్లు అమిత్‌షాకు సీఎం తెలిపారు.

# 3వ డివిజన్ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆదేశానుసారం సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం 3వ డివిజన్ పరిధిలోని అన్ని బూత్ లు 2150 గడపలు 100% పూర్తి చేసిన సందర్భంగా డివిజన్ అబ్జర్వర్ చందమామ స్కూల్ ఈవీఎస్ లక్ష్మీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా డివిజన్ నాయకులు నేరుగా కలిసి ప్రజా స్పందన తెలుసుకుంటూ, వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడుగుతూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నందుకు కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ఎంతగా ఆలోసిస్తుందో అందరూ ఆలోచించాలని, అలాగే ఒంగోలు ప్రజల కోసం ఒంగోలు అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు ఆలోచనలు చేస్తూ ఒంగోలు నీ అభివృద్ధిలో పథంలో శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు నిలుపుతున్నారని డివిజన్ అబ్జర్వర్ చందమామ స్కూల్ ఈవీఎస్ లక్ష్మీ ఒక ప్రకటనలో తెలియజేశారు. డివిజన్ లో ఏ సమస్యలు ఉన్నా కలిసి కట్టుగా ఉంటూ, ఏదైనా సమస్య ఉంటే అందరూ కలిసి ఆ సమస్యలు పరిష్కారం కోసం శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావుని కలిసి డివిజన్ అభివృద్ధికి అందరూ ముందుకు రావాలని సీనియర్ నాయకులు సూచించడం జరిగింది. ఒంగోలు మాజీ ఏఎంసీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నా క్లస్టర్ పరిధిలో 3వ డివిజన్‌లో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం త్వరగా పూర్తి చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంత త్వరగా అన్ని ఇల్లు పూర్తి చేయడంలో కీలకంగా పని చేసిన డివిజన్ అబ్జర్వర్ ఈవిఎస్ లక్ష్మిని ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, ఇలా అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు మంత్రి శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు బండారు మదన్ , నగర ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్ , క్లస్టర్ ఇంచార్జి కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు , కో క్లస్టర్ బైరపునేని సన్నీ, డివిజన్ అబ్జర్వర్ లు అంబటి ప్రసాదరావు , డివిజన్ అబ్జర్వర్ ఈవీఎస్ లక్ష్మి, డివిజన్ అధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ ఖాన్ , బూత్ ఇంచార్జిలు పద్మ , కొక్కిలిగడ్డ లక్ష్మీ , షేక్ మస్తాన్ , డొక్కా శ్రీనివాసరావు , లంకె తిరుపతి స్వామి , అభిషేక్, ఉప్పు శ్రీనివాసులు, బేగ్ జబ్బార్, కరేటి శివకృష్ణ, మల్లీశ్వరి, సరస్వతి , కలాం , భూపతి రమేష్ , రమా గారు, తిరుపతమ్మ, పద్మ, సుభాని ,నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బాలల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 15)




బాలల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అందరు సమష్టిగా కృషి చేయాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బంగారు బాల్యం కార్యక్రమమును అనుసరించి ప్రపంచ బాలల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవమును పురస్కరించుకొని పక్షం రోజులు జరిగే అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఐ సి డి ఎస్,బంగారు బాల్యం కమిటీ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్, సార్డ్స్ సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో కనిగిరి పట్టణం లోని పి వి ఆర్ పార్క్ నందు బాలల అక్రమ రవాణా పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ బాలలను అక్రమ రవాణా చేయడం, అమ్మడం, కొనడం, బలవంతంగా, ప్రలోభపెట్టి తరలించడం నేరమన్నారు. అధిక శాతం అణగారిన వర్గాల బాలల ఈ అక్రమ రవాణా బారిన పడుతున్నారని వారిని కాపాడాలన్నారు.సిడిపిఓ సరోజిని మాట్లాడుతూ బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడం వలన బాలల అక్రమ రవాణా నిరోధించవచ్చునని బాల్య వివాహాల నిషేధం పై అవగాహన కలిగించారు. బాలల అక్రమ రవాణా సంఘటనలు ఎదురైతే చైల్డ్‌లైన్ 1098 పోలీస్ 100, ఒన్ నేషన్ ఒన్ నెంబర్ 112 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ బాలబాలికలపై వేధింపులకు పాల్పడినా, అసాంఘిక చర్యలు జరిగినా, అసభ్యకర ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో పెట్టినా పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుమతి, సార్డ్స్ సంస్థ, గుడ్ హెల్ప్, జిఎస్అండ్ జిడికె ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

## గిరిజన ఆవాస ప్రాంతాల్లో

# మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)
గిరిజన ఆవాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను త్వరగా కల్పించడంపై మరింత దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. పీఎం-జన్ మన్, డీ.ఏ - జె.జి.యు.ఏ. పథకాలలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలలో పురోగతిపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గిరిజన ఆవాసాలలో, ప్రత్యేకించి ఐటీడీఏ పరిధిలో ఉన్న జిల్లాలోని పశ్చిమ ప్రాంత ప్రజలకు మౌలిక సదుపాయాలను ఘననీయంగా మెరుగుపరచాల్సి ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు గిరిజనులకు సమర్ధంగా అందేలా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణాలలో ప్రతివారం స్పష్టమైన పురోగతి ఉండాలని ఆమె చెప్పారు. గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడంతోపాటు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. బిల్లులను ప్రభుత్వం త్వరగా

4

## స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సంసిద్ధం కావాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్టాండింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుకర్ గుప్తా

(షణ్ముఖ వెలుగు బ్యూరో, బాపట్ల, జులై 15)
స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సంసిద్ధం కావాలని రాష్ట్రాల ఎన్నికల కమిషనర్స్ చైర్మన్, రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్టాండింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుకర్ గుప్తా తెలిపారు. జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ, పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణపై జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో సమావేశం జరిగింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలని మధుకర్ గుప్తా చెప్పారు. పంచాయితీ రాజ్ చట్ట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు ప్రణాళికల రూపొందించుకోవాలన్నారు. డీలిమిటేషన్, రిజర్వేషన్ అమలు పరిశీలించాలని, ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలన్నారు. రాజకీయంగా ప్రభావితం చేసే అంశాలను మందస్తుగా గుర్తించాలన్నారు. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకుని పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరి సెల్ ఫోన్ లో వారు స్వయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునే అధునాతనమైన సాంకేతికతను అమలులోకి తెస్తే చాలా బాగుంటుందని అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, రాజకీయ ఒత్తిడి లేకుండా ఎన్నికలు నిర్వహించడానికి సమర్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల పరిస్థితులపై సూక్ష్మ పరిశీలన ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని ఏపీ ఎన్నికల కమిషన్ నీలం సాహ్ని తెలిపారు. బాపట్ల జిల్లాలో 459 గ్రామపంచాయతీలు ఉన్నాయన్నారు. 426 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయని, మిగిలినవి కోర్టు కేసుల నేపథ్యంలో నిలిచి పోయాయన్నారు. 4,306 వార్డులు ఉండగా, గత ఎన్నికల్లో గెలుపొందిన వారి అధికారాలు 2026 ఏప్రిల్ ఒకటో తేదీ నాటితో ముగుస్తాయన్నారు. జిల్లా పరిషత్ స్థానాలు గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోనే ఉన్నాయన్నారు. గుంటూరు పరిధిలో 862 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, 57 జడ్పిటిసి స్థానాలు ఉన్నాయన్నారు. ప్రకాశం జిల్లా పరిషత్ పరిధిలో 792 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, (తరువాయి 4లో...)




## నియోజకవర్గంలో

# విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు

### డ్రాపౌట్లను తగ్గించేందుకే హైస్కూల్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ
### చదువుతోనే మంచి పౌరులు తయారవుతారు
### విద్య నుంచి రాజకీయాలను వేరు చేయాలి
### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 15)
అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులందరికీ సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెల్లడించారు. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం, వెల్లలచెరువులో మంగళవారం జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ లను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఏడాదిగా కూటమి ప్రభుత్వ తీసుకొచ్చిన పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును మంత్రి గొట్టిపాటి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వ తప్పిదాలతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా... మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలు అమలు చేస్తున్న విధానాన్ని ప్రజలకు వివరించారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం అనంతరం వెల్లలచెరువు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు దాతల సహాయంతో 137 సైకిళ్లను మంత్రి గొట్టిపాటి ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... విద్యార్థులను హైస్కూల్ విద్య వైపు ప్రోత్సహించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్లను తగ్గించే ఉద్దేశంతోనే విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందిస్తామని స్పష్టం చేశారు. తన స్నేహితులతో పాటు పలు కంపెనీలు, అసిస్ట్ వంటి స్వచ్ఛంధ సంస్థలు కూడా విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడంలో ఆర్థిక సహాయం చేస్తున్నారని, వారికి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలోని చిరు వ్యాపారులకు తోపుడు బళ్లు లబ్ధిదారులకు అందించామన్నారు. నేటి విద్యార్థులు మంచిగా చదువుకుంటేనే రేపు రాష్ట్రానికి ఉత్తమ పౌరులుగా తయారవుతారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. చదువుకునే వయసులో చదువుకోవాలని, రాజకీయాలు చేసేప్పుడు రాజకీయాలు చేయాలని చెప్పారు. విద్య నుంచి రాజకీయాలను వేరు చేయాలనేదే మంత్రి లోకేష్ ఉద్దేశమన్నారు. ఏపీలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో మంత్రి లోకేష్ విద్యా

4



## అర్హులైన ప్రతి లబ్దిదారునికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నివేశన స్థలాలు

### జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)
రానున్న మూడేళ్లలో రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండరాదన్న లక్ష్యంతో అర్హులైన ప్రతి లబ్దిదారునికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేయడం జరుగుచున్నదని, అందులో భాగంగా ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్దిదారుల వివరాలను పెండింగ్ లో లేకుండా ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయడంతో పాటు ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, తహసిల్దార్ల ను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ శ్రీ గోపాల క్రిష్ణ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దర్లతో సమావేశమై హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పిజిఆర్ఎస్ లో రెవెన్యూ అంశాలపై వచ్చిన దరఖాస్తుల పెండేన్సి, ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియ, రీ సర్వే పురోగతి, కౌలు రైతులకు పంట సాగుదారు హక్కుల కార్డు ల మంజూరు, నిత్యావసర సరుకుల పంపిణీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ పై తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్, తహసిల్దార్లను ఆదేశించారు. జిల్లాల్లో పిజిఆర్ఎస్‌లో రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా దరఖాస్తులను, సమస్యలను పెండింగ్ లో లేకుండా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. రీ ఓపెన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన (తరువాయి 4లో...)

# బిల్లుల కోసమే...మొక్కలు..!

### - నియోజకవర్గంలో జరుగుతున్న తీరు -రైతుల ముసుకులో అవినీతి పరులు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 14)
ప్రతి సంవత్సరం ఉపాధి హామీలో మొక్కలు తీసుకోవడం వాటికి బిల్లులు వచ్చిన వెంటనే వాటిని దున్ని వేయడం. అడిగేవారే లేరు అన్నట్లుగా తమకు నచ్చినట్లు చేస్తున్న కొంతమంది రైతులు నిరుపేద రైతులు ఆర్థికంగా ఎదగాలి అనే సదుద్దేశంతో కేంద్రప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పండ్ల తోటల సాగు చేసుకోవడానికి అనుమతులు ఇస్తుంది. ప్రతి సంవత్సరం ఇదే

4





## మైనర్లు వాహనాలతో రోడ్డు ఎక్కితే కఠిన చర్యలు

### సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమన ఆధ్వర్యంలో త్వరలో కౌన్సిలింగ్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 15) మండలంలో మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమనలు మంగళవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. మైనర్లు వాహనాలను నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలని ఎస్ఐ వి వేమన స్పష్టం చేశారు. అవగాహన లేని వాహనాల మీద ప్రయాణం ప్రమాదకరమని పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా త్రిబుల్ రైడింగ్ చేస్తే ఇక నేరుగా జైలుకే అన్నారు. అదే విధంగా మైనర్లు ఎవరైనా సరే వాహనాలు త్రిబుల్ రైడింగ్ జరిపితే ఊరుకునే ప్రసక్తే లేదని ఎస్ఐ మైనర్లను హెచ్చరించారు. త్వరలో ఎవరైతే మైనర్లు వాహనాలు నడుపుతున్నారో గుర్తించి తల్లిదండ్రులకి కౌన్సిలింగ్ ఇస్తామని సిఐ, ఎస్ఐలు తెలిపారు.

## రైతులు తమ పంటలకు పంటల బీమా చేసుకోవాలి

### ఏవో వెంకటేష్





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జులై 15) మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులందరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని స్వచ్ఛందంగా సచివాలయంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్ లేదా మీకు దగ్గరలోని మీసేవ కేంద్రాల వద్ద పంటల భీమా చేయించుకోవాలని తెలిపారు. పంటల బీమా ఎకరానికి రైతు ప్రీమియం కంది పంటకి 430, వరి పంటకి 860, సజ్జ పంటకి 156, మినుముకి 205, మిరపకి 4500, నువ్వులకి 180 రూపాయలు రైతులు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు శ్రీను, కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు శర్మ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా శంకరరావు జన్మదిన వేడుకలు

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 15) బీసీల హక్కుల సాధనకు అలుపెరగని పోరాటం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు నేటి తరానికి ఆదర్శప్రాయుడని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య పేర్కొన్నారు. శంకరరావు జన్మదిన వేడుకలలో భాగంగా పట్టణంలో మార్కెట్ సమీపంలోని పురపాలక పాఠశాలలో మంగళవారం జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సత్యంరాజు, సాయి, జిల్లా కార్యదర్శి మారం రవికుమార్, పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి కంకణాల రాంబాబు, నాయకులు భాస్కరరావు, రాంబాబు పి. సాయికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు





వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఇప్పటికే నాణ్యమైన యూనిఫాం, బూట్లు, బ్యాగ్ తో పాటు పుస్తకాలు కూడా అందించామని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి రంగుల పిచ్చి లేదని మంత్రి ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు. **పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం :** బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం తమ్మవరంలో నూతన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం నాడు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. రైతులు ఎవరూ అధైర్యపడవద్దని కోరారు. ప్రభుత్వం తరఫు నుంచి రైతులు పంపించిన చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. క్వాలిటీ పేరుతో రిజక్షన్ కు గురైన లోగ్రేడ్ పొగాకు కూడా మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.





## గిరిజన ఆవాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి



చెల్లిస్తున్నందున లబ్ధిదారులందరూ వెంటనే ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ఆవాస గ్రామాలకు రోడ్లు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు, అంగన్వాడి కేంద్రాల ఏర్పాటు, వంట గ్యాస్ కనెక్షన్లు, టెలిఫోన్ టవర్ల నిర్మాణం, మొబైల్ మెడికల్ యూనిట్ల సేవలు అందేలా శాఖల వారీగానూ, సమన్వయంతోనూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. సాంకేతిక సమస్యలు ఏమైనా తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర్రావు, డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వరరావు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి రవితేజ, డీఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డీఎస్ఓ పద్మశ్రీ, ఐసిడిఎస్ పిడి సువర్ణ, మత్స్యశాఖ జే.డీ.శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ జె.డి. రవికుమార్, వ్యవసాయ శాఖ జె.డి. శ్రీనివాసరావు, ఏపీ సిపిడిసిఎల్ ఎస్.ఈ. కట్టా వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాలు, టెలికాం శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బిల్లుల కోసమే...మొక్కలు..!

అదునుగా కొంతమంది రైతులు మాత్రం కేవలం డబ్బుల కోసమే మొక్కలు కోసం ఎస్టిమేషన్లు వేపించి గుంతలు తొవ్వినందుకు, మొక్కలు నాటినందుకు బిల్లులు చేసిన వెంటనే వాటిని సంరక్షించకుండా గాలికి వదిలేసి అవి చనిపోయిన పట్టించుకోకుండా నీటి బిల్లుల కోసం మాత్రం అధికారులను ఇబ్బందులకు గురి చేస్తూ, బెదిరించి,నయాన భయాన ఇచ్చి వారి చేత నీటి బిల్లులు చేయించుకుంటున్నా కొంతమంది రైతులు ఉన్నారు. ఈ విషయం తెలిసి కొంత తెలియక కొంత అధికారులు రైతులని ఏమీ అనలేక వచ్చిన ప్రతి ఒక్క రైతుకి పండ్ల తోటల సాగుకి అనుమతి ఇస్తున్నారు. ఒక రైతుకి ఐదు ఎకరాలు మించకుండా మూడు సంవత్సరాలు ప్రభుత్వ సహాయం అందిస్తుంది. త్రిపురాంతకం మరియు పుల్లలచెరువు మండలంలో కొన్ని పంచాయితీలలో కేవలం డబ్బులు కోసమే ఎస్టిమేషన్లు వేపించి శాంక్షన్ వచ్చిన వెంటనే గుంతలు తొవ్వి నందుకు మొక్కలు నాటినందుకు పేమెంట్ చేపించుకొని తర్వాత వాటిని దున్నివేసిన సంఘటనలు ఎన్నో ఉన్నవి. ఇప్పటికైనా అధికారులు నిజమైన రైతులను గుర్తించి వారికి శాంక్షన్ ఇస్తే మంచిది అని ప్రజలు కోరుకుంటున్నారు. అలాకాకుండా అడిగిన ప్రతి ఒక్కరికి ఇచ్చుకుంటూ వెళితే చివరికి అధికారులు కూడా ఇబ్బందులు పడతారు అని ప్రజలు భావిస్తున్నారు. ఈ ఏడాది ఉపాధి హామీ సిబ్బంది అడిగిన అందరికీ శాంక్షన్ ఇస్తారో లేదంటే నిజమైన లబ్ధిదారులను గుర్తించి శాంక్షన్ ఇస్తారో ఎలా ముందుకు వెళతారో చూడాలి మరి.

## స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సంసిద్ధం కావాలి







57 జడ్పిటిసి స్థానాలున్నాయన్నారు. డిలిమిటేషన్ ప్రక్రియకు ప్రణాళికలు రూపొందించాలని ఆమె సూచించారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 50 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు చేశామని జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. జిల్లాలో 12,60,997 ఓటర్లు ఉండగా, అందులో 6,44,171 మంది మహిళా ఓటర్లు, 6,16,826 మంది పురుష ఓటర్లు ఉన్నారన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిపిఓ ప్రభాకర్ రావు, గుంటూరు జెడ్పి సీఈవో జ్యోతిబసు, ప్రకాశం జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డీవో పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సేవా పరిపాలన, పేదల సంక్షేమానికి 11 ఏళ్లు

### బిజెపి సీనియర్ నాయకులు మువ్వల పార్థసారథి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 15)
మోడీ వికసిత భారతదేశపు అమృతకాలం సేవా సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరములు నిండాయని బిజెపి సీనియర్ నాయకులు మువ్వల పార్థసారది అన్నారు. ఈ సందర్భంగా పొదిలి 218 బూతులో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత దేశం అన్ని రంగాల్లో వేగంగా పురోగమిస్తోంది. 2014 నుండి ఇప్పటివరకు మోదీ ప్రభుత్వ పాలనలో దేశానికి అనేక మైలురాళ్లు దక్కాయి. అందులో ఐదు ముఖ్యమైన విజయాలను తెలియజేయడం జరిగింది ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకంగా ఖ్యాతి పొందిన ఈ స్కీం ద్వారా కోటీశ్వర ఖర్చులు లేకుండా పేద ప్రజలకు వైద్య చికిత్స లభిస్తోంది. జన్ ధన్ యోజన కోట్లాది పౌరులు బ్యాంకింగ్ వ్యవస్థలోకి అడుగుపెట్టి ఆర్థిక సురక్షత పొందారు. ప్రత్యక్ష లబ్ధి పంపిణీ అందులో కీలకం. ఉజ్వల యోజన పేద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి పొగమంచు నుంచి విముక్తి కలిగించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణకు మార్గం. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్మాణంతో ప్రజల జీవన శైలిలో మార్పు వచ్చింది. డిజిటల్ ఇండియా టెక్నాలజీ వినియోగంలో భారతదేశం ప్రపంచంలో ముందు వరుసలో నిలిచింది. గ్రామాలకూ ఇంటర్నెట్ సేవలు, నగదు రహిత లావాదేవీల విస్తరణకు బీజం వేశారు. ఈ విజయాలు భారతదేశ అభివృద్ధికి బలమైన ఆధారస్తంభాలుగా నిలుస్తున్నాయని తెలిపారు. అనేక పథకాలు కూటమి ప్రభుత్వం ద్వారా పేద ప్రజల మేలు జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి ఖాదర్ భాషా, మండలాధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు యుద్ధం మహేష్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నివేశన స్థలాలు




అవసరం ఉందన్నారు. రీ సర్వే పురోగతిపై సమీక్షిస్తూ, నిర్దేసించిన గడువులోపు రీ సర్వే ప్రక్రియను పూర్తీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. సిసిఆర్సి కార్డుల మంజురుకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిజమైన కౌలు రైతులకు సీసీఆర్సి కార్డులు మంజూరు చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. జిల్లా లో నిత్యావసర సరుకుల పంపిణీ ప్రక్రియ పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో సమావేశంలో ఎస్.డి.సిలు వరకుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డిఎస్ఓ పద్మశ్రీ, జిల్లా సర్వ్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, తదితర అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి రెవెన్యు డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా బొగ్గవరపు సుబ్బారావు ఎన్నిక

## మాజీ మంత్రి శిద్దా ఆశీస్సులు అందుకున్న నూతన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సుబ్బారావు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)

ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా దర్శి పట్టణానికి చెందిన బొగ్గవరపు సుబ్బారావు ఎన్నికైనట్లు జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు తెలియచేసారు.ఈ మేరకు ఒంగోలు ఆర్యవైశ్య భవన్ లో జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆర్యవైశ్య జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎన్నికల నిర్వాహక సభ్యులు శిద్దా పాండురంగారావు, పల్లపోతు వెంకటేశ్వర్లు,జలదంకి కృష్ణారావు,గునుపూడి భాస్కర్, పెనుగొండ శ్రీను ఈ మేరకు మీడియాకు తెలియ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జరిగిన ఒప్పందం మేరకు ప్రస్తుత అధ్యక్షులు కోట హనుమంతరావు పదవి కాలం ఆగస్టులో ముగుస్తుందని సెప్టెంబర్ నుండి బొగ్గవరపు సుబ్బారావు అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టే విధంగా ఎన్నికల పరిశీలక కమిటీ మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్మానం చేసినట్లు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బొగ్గవరపు సుబ్బారావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా నన్ను ఎన్నిక చేసినందుకు ఆర్యవైశ్య పెద్దలకు, ముఖ్యంగా రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, పల్లపోతు వెంకటేశ్వర్లు కు తాను కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు సుబ్బారావు తెలిపారు. సెప్టెంబర్‌లో పదవి భాద్యతలు చేపట్టిన తరువాత తాను ఆర్యవైశ్య అభ్యున్నతికి నిర్విరామంగా కృషి చేస్తానని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఆర్యవైశ్య పెద్దలు సహకారం, సలహాలతో సమాజ సేవలో నిరుపేద ఆర్యవైశ్య వర్గాలకు, ఆర్ధికంగా వెనుక బడిన ఆర్యవైశ్య విద్యార్థులకు,సామజిక సేవలో అండగా ఉంటానని తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బొగ్గవరపు సుబ్బారావు మాజీ మంత్రి శిద్దా రాఘవరావుని గౌరవ పూర్వకంగా కలసి తన పదవి రావడానికి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన సుబ్బారావును అభినందిస్తూ ఆర్యవైశ్య అభ్యున్నతికి కృషి చేస్తూ సామాజిక అభివృద్ధి చేస్తూ మంచి పేరు తెచ్చుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు గునుపూడి భాస్కర్, కూరపాటి సత్యనారాయణ, మువ్వల శ్రీనివాసులు, పబ్బిశెట్టి భాస్కర్, చినిగేపల్లి సురేష్, దేవకి మహానంది, అచ్యుత సత్యం, జెమిని నాగేశ్వరావు, ఒగ్గు పవన్, సింగంశెట్టి మల్లి, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతులు మేలైన యాజమాన్య పద్ధతులను పాటించాలి

### డిఆర్‌సి ట్రైనింగ్ కోఆర్డినేటర్ రజనీ కుమారి





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జులై 15)

మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 పథకంలో భాగంగా మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని డి ఆర్ సి ఒంగోలు జిల్లా శిక్షణ కోఆర్డినేటర్ రజనీకుమారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్‌సి శిక్షణ కోఆర్డినేటర్ రజనీకుమారి మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో రైతులందరూ మేలైన యాజమాన్య పద్ధతులను పాటించి పెట్టుబడి ఖర్చులు తగ్గించుకొని, అధిక ఆదాయాన్ని పొందాలని రైతులకు సూచించారు. అదేవిధంగా డి ఆర్ సి వ్యవసాయాధికారిని శైలజ మాట్లాడుతూ కంది పంటలో విత్తన శుద్ధి ట్రైకోడెర్మా విరిడేతో చేసుకోవడం వలన నేల ద్వారా సంక్రమించే తెగుళ్లను అరికట్టవచ్చని తెలియజేశారు. అదేవిధంగా వరి, మిరప పంటలలో వచ్చు తెగుళ్లు, పురుగులు గురించి, వాటి యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా మాలపాటి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 15)

వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా మాలపాటి వెంకట్ రెడ్డి మంగళవారం ఆధికారికంగా బాధ్యతలు చేపట్టారు. చైర్మన్‌ను మాలపాటీ వెంకట్ రెడ్డిని టిడిపి నేతలు సత్కరించారు. మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైనటువంటి మాలపాటి వెంకటరెడ్డిని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు మార్కాపురం మండల దళిత సామాజిక వర్గానికి చెందిన టిడిపి నేతలు కలసి పూలమాలలతో దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బుదాల జాన్ డేవిడ్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాకం అబ్రహం, టిడిపి నేతలు సుబ్బారావు, రాజు, ఏసేబు, సంతోష్, మరి కొంత మంది టిడిపి నేతలు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్‌గా నియమితులైన డాక్టర్ అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 15)

కందుకూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా రాష్ట్రానికి గవర్నర్‌గా నియమితులైన శుభ సందర్భంగా కందుకూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ మేము మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత శాసనసభ లోపల, బయట నాలాంటి యువ ఎమ్మెల్యేకు రాజకీయాలు, సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగేలా అశోక్ గజపతిరాజు తీర్చిదిద్దారని అలాంటి వారికి గవర్నర్ పదవి రావడం సంతోషించదగ్గ పరిణామం అన్నారు. డాక్టర్ అశోక్ గజపతిరాజును గోవా రాష్ట్రానికి గవర్నర్‌గా నియమించిన భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం కృతజ్ఞతలు తెలిపారు.

## మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడదాం

### సిపిఐరాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈశ్వరయ్య




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)

మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని, ఆ దిశగా ఆగస్టు 20 నుంచి 25 తేది వరకు జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మల లింగం భవనంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కే వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా సమితి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సనాతన ధర్మం పేరుతో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. విష సంస్కృతికి వ్యతిరేకంగా గ్రామీణ కళారూపాలను ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు. జన సమీకరణ నిర్దేశించిన ప్రకారం చేపట్టాలని సూచించారు. జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ మాట్లాడుతూ జిల్లాలోని పార్టీ సభ్యులు కుటుంబ సమేతంగా ఈ మహాసభలలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. పూర్వపు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, అభిమానుల ఇళ్లకు వెళ్ళాలి మహాసభల విషయాలు తెలియజేయాలని సూచించారు. జిల్లా సహాయ కార్యదర్శి ఆ వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర మహాసభల కరపత్రాలను లక్ష కుటుంబాలకు అందించాలని కోరారు. కనిగిరి నియోజకవర్గం నుంచి రెండు లక్షల నిధుల చెక్కును, వైపాలెంనుంచి రు. 80వేల నిధులు, బియ్యం,కొండేపి నియోజకవర్గం నుండి 90వేలు,బియ్యం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అందే నాసరయ్య, వై రవీంద్రబాబు, సయ్యద్ యాసిన్, యస్ డి మౌలాలి, షేక్ కాసీం, కొత్తకోట వెంకటేశ్వర్లు, కృష్ణ గౌడ్, దేవేండ్ల శ్రీను, బాణాల రామయ్య, కె రామకృష్ణ, ఆర్ విజయ, ఎస్ రావమ్మ,ఆర్.లక్ష్మి, నల్లూరి మురళి, పి ప్రభాకర్, ఆర్ కరుణానిధి, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50శాతం రాయితీ

### కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాకు కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50 శాతం విద్యా రాయితీ కల్పించాలని మంగళవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయాన్ని జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు హర్షాభినందనలతో స్వాగతిస్తున్నారు. వారంతా దీనిని తమ జీవితాల్లో మరపురాని మైలురాయిగా అభివర్ణిస్తున్నారు. రోజు వారీ ఆర్థిక ఒత్తిడిలో జీవిస్తూ, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి వెల్లడించడంలో కీలకపాత్ర పోషిస్తున్న విలేకరులకు ఈ రాయితీ గొప్ప ఊరటనిచ్చిందని వారు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపియుడబ్ల్యుజెఎఫ్ ప్రకాశం జిల్లా కమిటీ తరపున జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం జర్నలిస్టు కుటుంబాల భవిష్యత్‌కు ఆశాజ్యోతి లాంటిదని పేర్కొంది. పత్రికా స్వేచ్ఛను గౌరవిస్తూ, విలేకరుల సంక్షేమం పై చిత్తశుద్ధితో స్పందించిన కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# కంభాలపాడు, నందిపాలెం గ్రామల్లో పొలం పిలుస్తోంది






(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 15)

మండలంలోని కంభాలపాడు, నందిపాలెం గ్రామలలో మంగళవారం వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 క్రింద ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు వ్యవసాయ శాఖ నందు అమలులో ఉన్న పథకాలు, విత్తన సరఫరా మొదలైన అంశాల గురించి వివరించారు. భూసార పరీక్షల వల్ల కలిగే ఉపయోగాలు పచ్చిరొట్ట ఎరువులు, వాటి ఆవశ్యకతల గురించి రైతులకు తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి శైలజ గారు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది, మిరప పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కొత్త వరకు చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. మండల ఉద్యానవనశాఖ అధికారి (ఇంచార్జి) బి ధనలక్ష్మి మాట్లాడుతూ ఉద్యానవన శాఖలో ఉన్నటువంటి పథకాల గురించి తెలియజేశారు. కొత్తగా కూరగాయలు సాగు చేసుకుంటే వాళ్ళకి ఒక హెక్టార్ కి రూ.24,000 సబ్సిడీ వస్తుంది అన్నారు అదేవిధంగా పూల సాగుకు ఒక హెక్టార్ కి రూ.20,000 రాయితీ వస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జ్ఞాన తేజ,సుమన్ సుకుమార్, ఆయా రైతులు పాల్గొన్నారు.



## బీజేపీ సుపరిపాలన పై కరపత్రాల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 15)

మండలంలోని శివరాంపురం గ్రామంలో బిజెపి మండలం ఇన్చార్జి శాతరాజు పల్లి వెంకట ప్రవీణ్ ఆధ్వర్యంలో బీజేపీ 11 సంవత్సరాల సేవా సుపరిపాలన పేదల సంక్షేమం పేరుతో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి నియోజక వర్గం ఇన్చార్జ్ పీవీ కృష్ణారావు బిజెపి తో అభివృద్ధి జరుగుతున్నటువంటి సంక్షేమ పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్నవేనని, ప్రజలు సద్వినియోగపరచుకొని పేదలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వెనుకబడిన ప్రాంతాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం 1290 కోట్ల రూపాయలను విడుదల చేసి ప్రతి ఇంటికి మంచినీరు అందించే విధంగా పనులు ప్రారంభించిన ఘనత బీజేపీకే దక్కుతుందని కృష్ణారావు తెలిపారు. దేశ అభివృద్ధి దేశ రక్షణ ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం బిజెపి మండల కన్వీనర్ గుమ్మ రాఘవేంద్ర, వెంకటేశ్వర్లు గౌడ్, వెంకటేశ్వరరెడ్డి, బిజెపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అనాథ విద్యార్థికి సైకిల్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)
బొమ్మరిల్లు ఆశ్రమంలో కందేపి సుదర్శన్ విద్యార్థిని శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ తరపున ఆంధ్రకేసరి విద్యాలయంలో ఎంఎల్‌టీ కోర్సు చదివించడం జరుగుతుంది. ఇందుకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు. శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ వ్యవస్థాపకులు పోతులూరి శివబ్రహ్మాచార్యులు మాట్లాడుతూ ప్రతి పెద్దవాళ్ళు చదువుకుని ప్రయోజకులు కావాలన్నదే తన లక్ష్యం మని అన్నారు. అన్నార్థులకు ఆకలి చేర్చేందుకు విద్యార్థులకు చదువు కోసం సహాయ, సహకారాలు ఎప్పుడూ శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ ముందుంటుందని తెలిపారు. ఈ సేవలో పాల్గొన్నవారు, దేపూరి వెంకట్రావు పోతులూరి శివబ్రహ్మాచార్యులు తులసి సురేష్ ప్రిన్సిపాల్ కె వెంకటరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సుజన కుమారి, నాగండ్ల దివ్య, నందిపాటి వెంకటేష్, జంపని శివానంద్ కుమార్, దేవరకొండ నరసింహం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దామచర్ల ఆంజనేయులు జయంతి





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 15)
మండల కేంద్రం పొన్నలూరులో మంగళవారం దివంగత మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి నేతలు కార్యకర్తలకు తినిపించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు మాట్లాడుతూ దామచర్ల ఆంజనేయులు హయాంలోని గ్రామాల్లో రోడ్లు, తాగునీరు అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, మోరుబోయిన మాల్యాద్రి, పల్లపోతు ప్రసాద్, దాసరి కృష్ణారావు, మన్యం రమణయ్య, పల్లపోతు రమేష్ బాబు,ఉన్నాం బసవయ్య, పల్లపోతు వెంకట్రావు, ఉన్నం శ్రీనివాసరావు, రాఘవరెడ్డి, రమణారెడ్డి, మాధవరెడ్డి, ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, అనుమోలు సుధాకర్, మల్లికార్జున్, కంట గోపి తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం గ్రామానికి పిఎసిఎస్‌కు త్రీమెన్ కమిటీ నియామకం

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 15)



మండలంలోని చోడవరం పిసిఎస్ చైర్మన్‌తో పాటు మరో ఇద్దరిని మెంబర్లుగా నియమిస్తూ సహకార శాఖ ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. చోడవరం పిసిఎస్ చైర్మన్‌గా గోగినేవారిపాలెం గ్రామానికి చెందిన బొద్దులూరిలక్ష్మి ప్రసన్న మెంబర్‌గా, చోడవరం గ్రామానికి చెందిన రావి నారాయణ కట్టుబడివారిపాలెం అని, గ్రామానికి చెందిన కమ్మ వెంకటేశ్వర్లును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బొద్దులూరి లక్ష్మీ ప్రసన్న తెలుగు మహిళా మండల అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు ఆమె మాట్లాడుతూ తనను చైన్ పర్సన్‌గా నియమించినందుకు మంత్రి స్వామికి మారీటైమబోర్డు చైర్మన్ సత్యకి, టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావుకి, కొండపి మాజీ ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం తాగి వాహనం నడిపిన వారికి జరిమానా, జైలు శిక్ష




(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 15)
మండలంలో మద్యం తాగి వాహనం నడిపిన ఏ వెంకటరమణ అనే లారీ డ్రైవర్‌కు గిద్దలూరు కోర్టు జరిమానా జైలు శిక్ష విధించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలలో మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుపడగా వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా గిద్దలూరు కోర్టు న్యాయమూర్తి భరత్ చంద్ర వెంకటరమణకు 30 రోజులు జైలు శిక్ష , పదివేల రూపాయలు జరిమానా విధించారు.

# నగర అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)
సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు నగరంలోని 33, 37 డివిజన్లలో పర్యటించారు. ముందుగా 33వ డివిజన్ లో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియచేశారు. కొంతమంది తమకు పింఛన్లు రావడం లేదని ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకురాగా, ఎందుకు రావడం లేదని సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీనీ ప్రశ్నించారు. అర్హులైన వారందరికీ పింఛన్లు వచ్చేలా చూడాలని ఆదేశించారు. కొంతమంది తమకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరగా, త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇస్తానని హామీ ఇచ్చారు. తాగునీరు సరిగా రావడం లేదని, పారిశుధ్యం సరిగా చేపట్టడం లేదని కొంతమంది ఎం ఎల్ ఏ దృష్టికీ తీసుకురాగా, వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు జయంతి సందర్భంగా 33వ డివిజన్ టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను ఎంఎల్‌ఏ జనార్ధన్ రావు కట్ చేశారు. అక్కడి పోలేరమ్మ గుడిలో దామచర్ల ప్రత్యేక పూజలు చేశారు. 37వ డివిజన్ లో దామచర్ల జనార్ధన్ రావు అడుగు పెట్టగానే అక్కడి మహిళలు హారతులతో స్వాగతం పలికారు. డివిజన్ పరిధిలోని గాంధీనగర్ లోనీ ప్రతి వీధికి, ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గాంధీనగర్ ఐదవ లైన్ లో నివసించే ప్రజలు విద్యుత్ తీగలు కిందగా ఉన్నాయని, విద్యుత్ స్తంభాలు ఎత్తు పెంచాలని కోరారు. వెంటనే విద్యుత్ స్తంభాలు మార్చాలని విద్యుత్ ఇంజినీరింగ్ అధికారులను దామచర్ల ఆదేశించారు. గాంధీనగర్ లోని కొంతమంది తమ ప్రాంతాల్లో కాలువలు సరిగా తీయడం లేదని చెప్పారు. తాగునీరు కూడా సరిగా రావడం లేదని చెప్పడంతో, వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దామచర్ల మాట్లాడుతూ ఒంగోలు నగర అభివృద్ధి కాకుండా ప్రజా సమస్యలు పరిష్కారం చేయటమే నా లక్ష్యం అని అన్నారు, ఎంఎల్‌ఏ వెంట మున్సిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, టీడీపీ నగర అధ్యక్షుడు బందారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, నాయకులు యక్కల తులసిరావు, శివపురం వెంకట్రావు, రావుల పద్మజ, మండవ మురళీకృష్ణ, 33 వ డివిజన్ అధ్యక్షుడు నల్లూరి రవి, 37 వ డివిజన్ అధ్యక్షుడు మేడికొండ మోహన్ రావు, బూత్ ఇంచార్జిలు, సచివాల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## వీరయ్య చౌదరి హత్యకేసులో నిందితుడికి ముందస్తు బెయిల్ నిరాకరణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)
ఒంగోలు తాలూకాలో సంచలనం రేపిన ముప్పవరపు వీరయ్య చౌదరి హత్యకేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ముప్పా సురేష్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరస్కరించింది. క్రైం నెంబర్ 249/2025గా నమోదైన ఈ కేసుకు సంబంధించి, నిందితుడి బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 11వ తేదీన హైకోర్టులో వాదనలు జరిగాయి. వాదనల సమయంలో ప్రాసిక్యూషన్ తరపున ప్రభుత్వ న్యాయవాది లక్ష్మీనారాయణ నిందితుడి తరపున పృధిరాజు అలాగే మృతుడు వీరయ్య చౌదరి భార్య తరపున కె యస్ మూర్తి హాజరై తమ వాదనలు వినిపించారు. వాదనలు ముగిసిన తర్వాత హైకోర్టు తీర్పును రిజర్వ్ చేయగా మంగళవారం తీర్పును ప్రకటించింది. ప్రాసిక్యూషన్ తరపున హత్య కేసు దర్యాప్తు దశలోనే ఉందని, నిందితుడికి హత్యలో సంబంధం ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని, అలాగే అతనికి చెందిన కంపెనీ డైరెక్టర్ ఖాతా నుంచి ప్రధాన ముద్దాయి వినోద్‌కు నగదు బదిలీ జరిగినట్టు ఆధారాలు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ దశలో బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తు పై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని కూడా పేర్కొన్నారు. ఈ విషయాలన్నింటిని సమగ్రంగా పరిశీలించిన హైకోర్టు ప్రాసిక్యూషన్ వాదనలతో ఏకీభవిస్తూ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. దీంతో నిందితుడైన ముప్పా సురేష్‌కు తాత్కాలికంగా ఊరట లభించలేదు. ప్రస్తుతం ఈ కేసును ఒంగోలు డిఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు వేగవంతంగా దర్యాప్తు చేస్తున్నారు. నిందితులు పరారీలో ఉండే అవకాశం లేకుండా అన్ని కోణాల నుంచి విచారణను ముమ్మరం చేస్తున్నట్టు సమాచారం. హత్యకు సంబంధించిన మరిన్ని కీలక విషయాలు త్వరలో వెలుగులోకి వచ్చే అవకాశముందని పోలీసు వర్గాలు వెల్లడించాయి.

## 11వ రాష్ట్ర మహాసభ జయప్రదానికి అంగన్‌వాడీ శ్రేయోభిలాషులు, అభ్యుదయవాదులు సహకరించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)




సెప్టెంబర్ 20, 21 తేదీలలో ఒంగోలులో జరిగే ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) 11వ రాష్ట్ర మహాసభ జయప్రదానికి అంగన్వాడీ శ్రేయోభిలాషులు, అభ్యుదయవాదులందరూ సహకరించాలని యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కారుసాల సుబ్బరావమ్మ కోరారు. మంగళవారం సిఐటియు జిల్లా ఆఫీసులో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రెస్ మీట్‌లో కారుసాల సుబ్బరావమ్మ పాల్గొన్నారు. ఈ ప్రెస్ మీట్ లో సుబ్బరావమ్మ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐసిడియస్‌ని నిర్వీర్యం చేస్తూ బడ్జెట్‌లో నిధులు కోతపెడుతుందన్నారు.దీనితో లబ్ధిదారులను తగ్గించడానికి పోషణ ట్రాకర్ యాప్ ను తీసుకొచ్చిందన్నారు. ఈయాప్ తో అంగన్వాడీలపై పనిభారం పెరిగిందన్నారు. సిగ్నల్స్ పనిచేయక లబ్ధిదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. పోషక ఆహారం అందించడంలో సమస్యలతో అంగన్వాడీ సెంటర్లకు లబ్ధిదారులు దూరమవుతున్నారన్నారు. రాష్ట్రంలో 42 రోజులు చారిత్రాత్మక సమ్మె ఒప్పందాలను అమలుచేయడంలో టిడిపి కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. 2024 జూలైలో వేతనాలు పెంచుతామని ఒప్పందం చేసుకున్నా నేటికి పెంచలేదు. యాప్ ల బారాన్ని తగ్గించకపోగా మరింత పెరిగిందన్నారు.ప్రభుత్వం ఇచ్చిన ఫోన్స్ పనిచేయకపోవడం, సిగ్నల్స్ లేకపోవడంతో అంగన్వాడీలలో పని ఒత్తిడి ధీర్ఘకాల వ్యాధుల బారీనపడుతున్నారు.మరొక వైపున ప్రభుత్వం నిర్ణయించిన ఆదాయపరిమితి కంటే తక్కువగా వేతనాలు తీసుకొంటున్న అంగన్వాడీ ఆయా,మినీ వర్కర్స్, పట్టణాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు సంక్షేమ పథకాలు వర్తించటంలేదన్నారు.తల్లికి వందనం, అంగన్వాడీ కుటుంబసభ్యులకు ఫించన్లు, వాహనమిత్ర, రేషన్ కార్డులను ప్రభుత్వ ఉద్యోగులని తొలగిస్తున్నారన్నారు. అంగన్వాడీ పోరాటాల ద్వారా మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చటం, రిటైర్మెంట్ వయస్సు పెంచటం, గ్రాట్యుటిని సాధించుకోవడం జరిగింది.గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్ ఉద్యమ రూపకల్పనకు జరిగే 11 వ రాష్ట్రమహాసభల జయప్రధానికి జిల్లాలోని అభ్యుదయవాదులు, ఉద్యమ శ్రేయోభిలాషులు సహాయ,సహకారాలు అందించాలని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు,ప్రధానకార్యదర్శి యం. రమేష్, ఈదర అన్నపూర్ణ, శ్రామిక మహిళా జిల్లాకన్వినర్ పి. కల్పన, సిఐటియు జిల్లాఅధ్యక్షులు, ఉపాధ్యక్షులు కాలం సుబ్బారావు, జి. వి. కొండారెడ్డి, అంగన్వాడీ యూనియన్ జిల్లానాయకులు పద్మ, సుబ్బమ్మ,ధనలక్ష్మి, హెమీమా, యం. శోబారాణి, ఆధిలక్ష్మి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

## కేంద్ర హెూం మంత్రిని కలిసిన సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)
ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాని ఆయన కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు.





## ఘనంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకర్‌రావు జన్మదినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)
ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకర్ రావు జన్మదినోత్సవ సందర్భంగా ప్రకాశం జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బలగాని ఆంజనేయులు అధ్యక్షతన ఒంగోలు చావల వారి వీధిలో బీసీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అజీజ్, సంయుక్త కార్యదర్శి నక్క ప్రసాద్, తన్నీరు శివప్రసాదరావు, మాచవరపు నాగాంజనేయులు, నగర ప్రధాన కార్యదర్శి పోతులూరి శివబ్రహ్మాచార్యులు జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి అలుగుపల్లి శివకృష్ణ పలువురు బీసీ నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కరేడు భూ పోరాటంలో అన్ని గ్రామాల యానాదులు సమావేశం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 15)
మండలంలోని కరేడు పంచాయతీలో గత మార్చిలో విండోసోల్‌కి భూములు ఇవ్వాలని జీవో రిలీజ్ చేయడం జరిగింది. జీవో తర్వాత ఎలాంటి గ్రామసభ నిర్వహించకుండా పొలాలకు నోటీసులు పంపించడం జరిగింది. దీనిపై ఆందోళన పడ్డ మేమందరం ఒక్కసారిగా హైవే దిగ్బంధనం చేయడం జరిగింది. అప్పుడు గవర్నమెంట్ గ్రామసభ ఏర్పాటు చేసింది . అనంతరం 70 శాతం మంది భూమిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు అని, ఒక అపోహ జనాల్లోకి తీసుకెళ్లడం జరిగింది. ఆ అపోహనే పోగొట్టేందుకు అది కరెక్ట్ కాదు అని నిరూపించేందుకే కర్రేడు పంచాయతీలోని ఆరు గ్రామాల యానాదులతో మీటింగ్ సమావేశం ఏర్పాటు చేసి మా భూములు మా ఇల్లు ఎవరికీ ఇవ్వమని తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో మర్రిచెట్టు సంఘం బాలకోటయ్య సంఘం ఆకుతోట్ల సంఘం పొల్లుగట్టి సంఘం ధర్మారెడ్డి , సంఘం మొగల్ధరు సంఘం అలగాయపాలు ఎస్టీ కాలనీ గిరిజన సభ్యులు అందరు కలిసి కులంకుషంగా చర్చించారు. పత్తి బాలకోటయ్య,చేవూరి శ్రీనివాసులు ,నటరాజు,సురేషు ,మస్తానమ్మ, పోలమ్మ ,మాల కొండయ్య, సురేషు, వసంతమ్మ, చౌటు వెంకట్రావు, కత్తి చెంచయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కుట్రలను తెలుగుదేశం నాయకులు తిప్పి కొట్టండి

**సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**





(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జులై 15)

వైసీపీ కుట్రలను తెలుగుదేశం నాయకులు సమిష్టిగా తిప్పికొట్టాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఎదుర్రాళ్లపాడు, బురదపాలెం, మునగపాడు, వెలిగండ్ల, మంగాపురం గ్రామల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి పాంప్లేట్లు పంచి బూత్ ఇన్చార్జిలతో మై టి డి పి యాప్‌లో ఆ కుటుంబాల వివరాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి పదవులు వేల రూపాయలు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు, కిడ్నీ, కాలేయం, తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి రూ.15 వేలు గా మొత్తంగా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీ అయినటువంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని అన్నారు. యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పోలీస్ శాఖలు నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు.

ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు. గత వైసిపి పాలకులు పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, ఇంకా రూ.4,000 కోట్లు ఖర్చు చేస్తేనే ఆ ప్రాజెక్టు పూర్తి అవుతుందని త్వరలోనే ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తామని అన్నారు. త్వరలోనే ప్రత్యేక మార్కాపురం జిల్లా సకారం చేస్తామని అన్నారు. టిడిపి శ్రేణులు వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తీపి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్), మాజీ మండల పార్టీ అధ్యక్షులు వరికూటి రామిరెడ్డి, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి ముప్వ కాటం రాజు, ఆయా బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.







# ప్రజా శ్రేయస్సుకు పరితపించిన దామచర్ల ఆంజనేయులు

**ఘనంగా దామచర్ల ఆంజనేయులు జయంతి**

**నివాళులర్పించిన దామచర్ల మనవడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)

మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 96వ జయంతి సందర్భంగా ఒంగోలులో టీడీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. దామచర్ల మనవడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు బాపూజీ మార్కెట్ కాంప్లెక్ వద్దగల ఆంజనేయులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలోని ఎన్ టి ఆర్, దామచర్ల విగ్రహాలకు జనార్ధన్ రావు పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ప్రజానేతగా సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి,తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకులు మా పెద్దాయన ఆంజనేయులు అని, నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించేవారు.పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపి నియోజకవర్గ పరిశీలకుడు వినుకొండ సుబ్రమణ్యం, నగర పార్టీ అధ్యక్షులు బందారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడపాటి వెంకట్, కొఠారి నాగేశ్వరరావు, యక్కల తులసిరావు, టీవీ శ్రీరామమూర్తి, వెంకటేశ్వరరెడ్డి, గుర్రాల రాజ్ విమల్, అట్లూరి వెంకటేశ్వర్లు, తాతా ప్రసాద్, తూము సుబ్బారావు, గోగినేని రామారావు, బెజవాడ మురళీకృష్ణ, రాచర్ల వెంకట్రావు, మహిళా నాయకురాళ్ళు రావుల పద్మజ,నిడమానూరీ పావని,కె. కుసుమకుమారి, బోను దుర్గ,ఉప్పలపాటి నాగేంద్రం, బీరం అరుణ రెడ్డి, నాలం నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.







# భూములను వదిలి వెళ్లడం అంటే మా ప్రాణాలను వదిలివేయుడమే





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 15)

సస్యశ్యామల సాగు భూములు, రైతు కూలీలకు వ్యవసాయ పనులు, మత్స్యకార కుటుంబాలకు మత్స్యసంపద స్థిరమైన జీవనోపాధితో కలకలలాడుతూ పాడిపంటలతో నిత్యం తులతూగే కరేడు ప్రాంత భూములను వదులుకొని పోవడం అంటే మా ప్రాణాలను వదిలివేయటమేనని కరేడు ప్రాంత రైతులు మంగళవారం తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చి ఆవేదన వెల్లబుచ్చారు. సమంజసమైన కరేడు ప్రాంత రైతులకు పూర్తి సంఘీభావాన్ని ప్రకటించి రైతులు పక్షాన నిలబడాలని జగన్మోహన్‌రెడ్డిని వినతి పత్రం ద్వారా కోరారు. రెండుకారుల పంటతో కరేడు చుట్టుపక్కల ప్రాంతాల భూముల్లో వేరుశనగ అన్ని రకాల కూరగాయలు జామాయిలునారు, సవకనారు, మామిడి, కొబ్బరి,జామ తోటలు, సముద్రం మీద ఆధారపడి బతికే మత్స్యకార కుటుంబాలు, వ్యవసాయ కూలీ పనుల మీద ఆధారపడి బతికే వేలాదిమంది శ్రమజీవులు కరువు అంటూ ఎరగకుండా బతుకుతున్న పచ్చని జీవితాల్లో పారిశ్రామిక విధానం పేరుతో మా జీవితాల్లో మంటలు రేపుతున్నారని మాకు ఆ అభివృద్ధి వద్దు ఆ పారిశ్రామిక ఫ్యాక్టరీలు వద్దని మా భూములే మాకు ముద్దని కరేడు రైతులు చెప్పారు. సావధానంగా రైతులు బాధను విన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మన రైతులకు సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నాను. మీ భూములు పై మీకే పూర్తి హక్కు ఉంటుందని ప్రజాభిప్రాయానికి, రైతుల అభిప్రాయానికి భిన్నంగా భూములు సేకరించడం సరైనది కాదని అన్నారు. ఇండో సోల్ ప్రాజెక్టుకు నా

**జగన్‌కు తెగేసి చెప్పిన కరేడు గ్రామ రైతులు**
**కూటమి ప్రభుత్వం ఎంత నిర్బంధం ప్రయోగించిన ఒక్క సెంటు భూమి కూడా వదులుకోము**
**జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన ధైర్యంతోనే మా పోరాటాన్ని ఉదృతం చేసి భూములను నిలబెట్టుకుంటాం**

ప్రభుత్వం చేవూరు ప్రాంతంలో భూములు కేటాయించిందని పని కూడా మొదలుపెట్టారు దానిని కాదని కరేడు ప్రాంతంలో భూములు ఇవ్వడం కూటమి ప్రభుత్వం దురుద్దేశం బయటపెడుతుందని అన్నారు. బిపిసిఎల్ ప్రాజెక్టుకు భూములు కావాల్సి ఉంటే ప్రభుత్వ భూములను కేటాయించాలని సూచించారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీకు పూర్తిగా అండగా ఉంటారని భూములు పోతాయని ఆవేదన చెందుతున్న రైతులకు మనోధైర్యం చెప్పారు. అవసరమైతే గ్రామాన్ని సందర్శించి మన రైతులందరికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి రైతులు ఐక్యంగా ఉండాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ కరేడు గ్రామపంచాయతీలో ఒక్క ఎకరా భూమి తీసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒప్పుకోదని పచ్చని పొలాలను చంద్రబాబునాయుడు బలవంతంగా లాక్కుంటున్నాడని దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తూ కరేడు ఉద్యమాన్ని బలపరుస్తున్నామని అన్నారు. వైయస్ జగన్ ను కలిసిన వారిలోఎమ్మెల్సీ తూమాటి మాధవరావు,కరేడు గ్రామ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు సీతారెడ్డి, రైతు నాయకులు మిరియం శ్రీనివాసులు, రైతు ప్రతినిధులు దగ్గుమాటి సుబ్బరామిరెడ్డి, కొక్కిలగడ్డ కృష్ణారావు,తెడ్డు శ్రీనివాసుల రెడ్డి,సవరం పెద్ద వెంకట్రావు,పీతా రమణయ్య,నల్లప రెడ్డి సుధాకర్ రెడ్డి, కేశవరపు జాలిరెడ్డి, పోకూరి వినయ్, పీతా రామకృష్ణ,బొమ్మిరెడ్డి శరభా రెడ్డి,వీరేపల్లి పదారెడ్డి, జెడ్పీటీసీ ప్రతినిధి శ్రీనివాసమూర్తి, డోలా సురేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వానికి ప్రాధాన్యత

**జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ వి ప్రత్యూష**







(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 15)

ప్రస్తుత సమాజంలో కోర్టు కేసులు త్వరగా పరిష్కరించుకోవడం కోసం మధ్యవర్తిత్వానికి చాలా ప్రాధాన్యత ఏర్పడిందని జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ వి.ప్రత్యూష తెలిపారు. మంగళవారం దేశం కోసం మధ్యవర్త్విత్యం అవగాహన వారోత్సవాలలో భాగంగా స్థానిక కోర్టు ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేయగా న్యాయాధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదిలి కోర్టు వద్ద ఇద్దరు మధ్యవర్తులను ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ వారు నియమించినట్లు తెలిపారు. వీరు వారికి వేటాయించిన కేసుల్లో ఇరుపార్టీలకు సత్వర పరిషారిరానికి మధ్యవర్తులు చూపించాల్సింది తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని మధ్యవర్తిత్వం ద్వారా తమ కోర్టు కేసులను పరిష్కరించుకోవాలన్నారు. ఈ సందర్భంగా 1కే వాక్ కూడా నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవి రమణ కిషోర్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు ఎస్‌కే షబ్బీర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# చట్టాల పట్ల అవగాహన కలిగించటం బాధ్యత

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)

చట్టాల పట్ల అవగాహన కలిగించటం అనేది న్యాయవిద్య అభ్యసిస్తున్న ప్రతి ఒక్క విద్యార్థి యొక్క బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన లీగల్ లిటరసీ క్లబ్ ను ఏర్పాటు చేస్తూ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి న్యాయ శాస్త్రం అభ్యసించే విద్యార్థి ప్రత్యామ్నాయ మార్గం ద్వారా సమస్యల పరిష్కారం అనే అంశానికి సంబంధించిన ఐదు పరిష్కార విభాగాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం ప్రకాశం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మధ్యవర్తిత్వం అనే అంశం మీద అవగాహన కలిగి మధ్యవర్తిత్వం ద్వారా ఏ విధముగా కక్షిదారుల మధ్య వ్యాజ్యాలను పరిష్కరించాలి అని అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయ కళాశాల కరస్పాండెంట్ సిహెచ్. రామకృష్ణారావు మాట్లాడుతూ ఈ లీగల్ లిటరసీ క్లబ్ మా కళాశాలలో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకమని తమ విద్యార్థుల ద్వారా వీలైనంతవరకు సామాన్య ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కలుగజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కే నటరాజ్ కుమార్ పాల్గొన్నారు.

# డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు పురస్కార ప్రధానం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)

నాగభైరవ సాహిత్యపీఠం జాతీయకవి డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు పేర ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా అనువాద సాహిత్యంపై పురస్కారప్రదానం కోసం పుస్తకాలను ఆహ్వానించింది.వచ్చిన పుస్తకాలను పరిశీలించి న్యాయనిర్ణేతల అభిప్రాయం మేరకు రు.10,000 ప్రథమ బహుమతికి ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి రచించిన “నెత్తురునది” నవలను, రు.5,000 ద్వితీయబహుమతికి కోనేరు కల్పన రచించిన “దర్పణం” కథాసంపుటిని ఎంపిక చేసినట్టు సాహితీపీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆగస్టు 17వతేది (ఆదివారం) ఉదయం జరిగే కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేస్తామని, సన్మానం జరుగుతుందని వారు తెలిపారు.

# చిరు ఉద్యోగుల పై కొరడా ఝులిపిస్తున్న రాజకీయ సిఫార్సులు

### నిబంధనలకు పాతర
### జిల్లా అధికారుల పై రాజకీయ ఒత్తిడి తగదు
### పారదర్శకంగా బదిలీలు జరిగే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి

**సుజన్ మాదిగ**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)**

రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి, చిరు ఉద్యోగులపై రాజకీయ నాయకుల సిఫార్సులు కొరడా ఝులిపిస్తున్నాయని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ మాదిగ తెలిపారు. మంగళవారం ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా పంచాయతీశాఖలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ మరియు సచివాలయాలలో వివిధ గ్రేడ్ల కార్యదర్శులతో పాటుగా, డిజిటల్ అసిస్టెంట్లు, వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు,జిల్లా వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న అగ్రి అసిస్టెంట్లు, ఇలా చిరు ఉద్యోగుల పాలిట రాజకీయ నాయకులు సిఫార్సులు శాపంగా మారాయన్నారు. కష్టపడి చదివి ఉద్యోగం తెప్పించుకున్న చిరు ఉద్యోగులకు, ఈ పద్ధతి తలనొప్పిగా మారిందన్నారు.సొంత మండలంలో ఐదేళ్లు పూర్తి చేసుకున్న వారిని బదిలీ చేయాలనేది నిబంధనలు చెబుతున్నాయి.అయితే రాజకీయ నాయకుల సిఫార్సు లేఖలతో, చిరు ఉద్యోగులను జిల్లా నలుమూలల సూదూర ప్రాంతాలకు బదిలీ చేయడంతో ఒక్కసారిగా వారికి దిక్కుతోచని స్థితి ఏర్పడిందని, వారికి ఏం చేయాలో పాలు పోక జిల్లా కలెక్టర్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. ఐదు సంవత్సరాలు నిండక పోయిన, ఆన్లైన్లో నమోదు చేసు కోకుండా ఉన్న ఉద్యోగులను కూడా బదిలీ చేస్తున్నారు. దీంతోపాటుగా స్పౌజ్ కేసు ఉన్నప్పటికీ, దీనిని పరిగణనలోకి తీసుకోవటం లేదని ఆరోపించారు. చిరుద్యోగులపై రాజకీయ నాయకులు సిఫార్సు లేఖలు శాపంగా మారి, వారిని ఆందోళనకు గురిచేస్తున్నాయని దీనిని పునర్ ఆలోచించుకోవాలని, సుజన్ అన్నారు. ఒంగోలు పరిసరాల్లో పనిచేసే చిరుద్యోగులను, ఒక్కసారిగా గిద్దలూరు, మార్కాపూర్, ఎర్రగొండపాలెం, కంభం, కనిగిరి, తదితర సుదూర ప్రాంతాలకు చిన్నపాటి ఉద్యోగులను బదిలీలు చేయటం సరికాదన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, స్పౌజ్ కేసులను పరిగణలోకి తీసుకోవాలని, దీంతోపాటుగా ఐదు సంవత్సరాలు నిండని ఉద్యోగులను ఆన్లైన్లో అప్లై చేసుకొని ఉద్యోగులను మినహాయించాలని, ఆయన విజ్ఞప్తి చేశారు. రాజకీయ సిఫార్సులకి జిల్లా అధికారులు తలొగ్గ కూడదని హితవుపలికారు. చిరు ఉద్యోగుల బాధలను మానవతా కోణంలో ఆలోచించి, వారి జీతభత్యాలను దృష్టిలో పెట్టుకొని, కుటుంబ ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని, జిల్లా కలెక్టర్ ఈ బదిలీలపై దృష్టి సారించి ప్రభుత్వ నిబంధనలు అమలు జరిగే విధంగా చేయాలని, బదిలీలలో పారదర్శకత పాటించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు, ఎంఎస్‌పిఎస్ రాష్ట్ర నాయకులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## లంపి స్కిన్ టీకాలు వేయించాలి
### పశు వైద్యాధికారి శివరామకృష్ణ



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 15)**

మండలంలోని తెల్ల పశువులు కలిగి ఉన్న పాడి రైతులు ముద్ద చర్మవ్యాధి టీకాలు(లంపి స్కిన్) వేయించుకోవాలని మంగళవారం పశు వైద్యాధికారి జై శివరామకృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 31 వరకు ప్రతి గ్రామంలో ఎద్దు ,ఆవు లకు ప్రభుత్వం ఉచితంగా టీకాలు పంపిణీ చేసిందని ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకుని ఆవులకు, ఎద్దులకు టీకాలు వేయించాలి తెలిపారు. తెల్ల పశువులకు వ్యాధి లక్షణాలు శరీరం మొత్తం బొబ్బలు పుండులు ఏర్పడి, జ్వరం 106 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉండి, ఆకలి లేకుండా నీరసించి చనిపోతాయని అన్నారు. తెల్ల పశువులు టీకాలు వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు మాల్యాద్రి, రైతులు పాల్గొన్నారు.

## దామచర్ల ఆంజనేయులు జయంతి సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 15)**

మండల కేంద్రమైన పొన్నలూరు మంగళవారం దివంగత మాజీమంత్రి దామచర్ల ఆంజనేయులు 96వ జయంతి సందర్భంగా వెలగపూడి శ్రీనివాసులు బీసీ కాలనీలో100 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆంజనేయులు గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఆయన హయాంలో మండలంలో గ్రామాలలో రోడ్లు , తాగునీరు సంబంధించి వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశారు అన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 15)**

మండలంలోని వెల్లటూరు, వెంకుపాలెం గ్రామాలలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మారి టైం బోర్డు చైర్మన్ సత్య ఆదేశాల మేరకు ప్రతి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల గురించి దాదాపు 200 కుటుంబాలకు పైగా వివరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మన్నెం రమణయ్య, దొంటేటి మధుసూదన్ రావు, అనుమోలు సుధాకర్, యూనిట్ ఇంచార్జ్ చిడిపోతూ శ్రీకాంత్, మండల టిడిపి ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, గ్రామ పార్టీ అధ్యక్షులు మాదాల ప్రసాద్, సర్పంచ్ జాజుల మల్లికార్జున కార్యకర్తలు పాల్గొన్నారు

## నూజెండ్ల, జిఎన్ పాలెం సొసైటీ అధ్యక్షులుగా బచ్చు, ముంద్రు



**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జులై 15)**

మండలంలోని నూజెండ్ల, గుర్రపు నాయుడుపాలెం ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు నియామకం జరిగింది. నూజెండ్ల పిఎసిఎస్ అధ్యక్షులుగా బచ్చు అంజిరెడ్డి, గుర్రపు నాయుడుపాలెం సొసైటీ అధ్యక్షులుగా ముంద్రు సుబ్బారావు లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు సొసైటీల సీఈవోలు తెలిపారు. అలాగే ఈ రెండు సొసైటీల పాలకవర్గానికి సంబంధించి త్రిసభ్య కమిటీలను నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులుగా నియమితులైన బచ్చు అంజిరెడ్డి, ముంద్రు సుబ్బారావులు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులుని కలిసి తమ నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కరేడుపై వాలిన గద్దల రెక్కలు విరుస్తాం

### కరేడు గ్రామాల్లో మహిళల ప్రతిన
### కరేడు గ్రామ భూ రక్షణకై మహిళా సంఘాల ఐక్యవేదిక పర్యటన
### పోరులో భాగస్వాములు అవుతాం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 15)**

కరేడు గ్రామ భూ రక్షణకై మహిళా సంఘాల ఐక్యవేదిక రైతు కూలీల పోరులో భాగస్వాములు అవుతామని, జీవో 43 రద్దు చేసేవరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. కరేడు భూ పోరాటానికి మద్దతుగా రాష్ట్ర మహిళా సంఘాల ఐక్యవేదిక నాయకులు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ కరేడు గ్రామం పచ్చని పంటలతో మంచి వాతావరణంతో 18 వేల మంది జనాభాకు ఉపాధితో కడుపు నింపుతుందని, దాన్ని నాశనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అదానీకి కట్ట పెట్టాలన్న దుర్మార్గపు ప్రయత్నాలను చాలా బాధాకరమన్నారు. 8 వేల ఎకరాలు భూమిని రైతులనుండి సేకరించి ఇండో సోలో కంపెనీలకు అదానీ సంస్థకి లాభాల కోసం కట్టబెట్టడానికి జీవో నెంబర్ 43 తీసుకొచ్చిందన్నారు.రైతులు అనుమతి లేకుండా చేసే ఈ ప్రయత్నం చాలా దుర్మార్గమని అన్నారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, ఇప్పటికే చాలామందికి ఉపాధి అరకురా ఉంటే పొలాలు లాగేసుకుంటే రైతులు ఎలా జీవించాలని విమర్శించారు. రాష్ట్రంలో నిరుప్రయోగంగా ఉన్న స్థలాలు చాలా ఉన్నాయని కాకినాడలో ఎస్సీజెడ్ లో సేకరించిన భూములు నిరుప్రయోగంగా ఉన్నాయని అక్కడ పెట్టుకోవచ్చున్నారు. ఇక్కడ వేలమందికి బతుకునిస్తున్న భూమి ని కొల్లగొట్టడం ప్రజల అభివృద్ధికి కాదని పెట్టుబడి దారుల లాభాల కోసమేనన్నారు. ఎందుకు కంపెనీ పెట్టట్లేదని ప్రశ్నించారు. గతంలో జగన్ బినామి అన్న షిరిడీ సాయి,ఇండోసోల్ కంపెనీలు ఇప్పుడు చంద్రబాబు బినామీ లయ్యాయా? లేక ఆ కంపెనీ లకు ఊడిగం తాము చేస్తూ జనం చేత కూడా చేయించడానికా అని ప్రశ్నించారు.



వేలు ముద్ర వేయనిది పెన్షన్ ఇవ్వరు. రేషన్ ఇవ్వరు. మరి వారి అనుమతి లేకుండా భూములు,ఇళ్ళు తీసుకునే హక్కు లేదని, ఇప్పటికే లక్ష ఎకరాల పైగా కంపెనీల కోసం సేకరించిన భూములు ఉండగా కరేడు భూములను లాక్కోవడం వారి భూదాహానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి, అఖిలభారత మహిళా సమాఖ్య జాతీయ నాయకులు వనజాక్షి, రాష్ట్ర కార్యదర్శి దుర్గ భవాని, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు పద్మశ్రీ, ప్రగతిశీల మహిళా సంఘం, పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ముందుకు సాగుదాం

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







**(షణ్ముఖ వెలుగు, కందుకూరు ,జూలై 15)**

స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన "విజన్ 2047" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కందుకూరు శాసనసభ ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికను ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు.

**కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన కీలక నిర్ణయాలు :**

ప్రతి గ్రామానికి తాగునీరు, ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్, యువతకు ఉపాధి అవకాశాలు, పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, టాబ్‌లు, క్రీడా పరికరాలు, గ్రామీణ ప్రాంతాల్లో టెలీ మెడిసిన్‌తో కూడిన హాస్పిటల్స్, ప్రతి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, ఉద్యోగ మేళాలు, సిసి రోడ్లు, వంతెనల ద్వారా మెరుగైన ప్రాథమిక సదుపాయాలు, రైతులకు పలు సబ్సిడీ పథకాలు. పైన తెలిపిన ప్రధాన లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మనందరం కలిసికట్టుగా కృషి చేస్తే, 2047 నాటికి మన రాష్ట్రాన్ని దేశానికి మోడల్‌గా తీర్చిదిద్దుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బి సరోజా దేవికి నివాళులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)**

ప్రకాశం జిల్లా సంగీత కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఒంగోలు నగర గాయనీమనులు సమైక్యంగా మహానటి అందాల తార పద్మశ్రీ పద్మభూషణ్ బిరుదాంకితురాలైన బి సరోజా దేవి మృతికి సంతాప సూచకంగా ఒంగోలు సివిఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణంలో 15 7 2025వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఘనంగా నివాళులర్పించారు. అలాగే సినీ నటులు కోటా శ్రీనివాసరావు మృతికి సంతాప సూచికంగా నివాళులర్పించారు. ఇందులో పాల్గొనిన కళాకారులు డాక్టర్ చల్లా నాగేశ్వరమ్మ, ఏల్చూరి అనంతలక్ష్మి, యు లక్ష్మీ తులసి, తాళ్లూరి శ్రీదేవి, సిహెచ్ శేషారత్నం, నిర్మలమ్మ, యశోద, ఎస్ వెంకటలక్ష్మి, ఎస్‌కె బాబు, నక్కా సుకుమార్, తబలా పాండు, జెర్మియా, గుర్రం కృష్ణ, యు కోటేశ్వరరావు, ఆర్మీ కోటేశ్వరరావు, శ్రీగిరి శ్రీను, అంగలకుర్తి ప్రసాద్, తబలా నాని, నెల్లూరు నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతితో కొత్త ఉత్సాహం పోలీస్ సిబ్బందికి ఇంకా మెరుగైన సేవలందించాలి

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)**

జిల్లా పోలీసు కార్యాలయంలోని పరిపాలనా విభాగంలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ పీఎస్ఎస్ కోటేశ్వరరావు, కె ప్రభాకరవర్మ లకు సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి పొంది మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికి అభినందనలు తెలిపారు. ఎప్పటికప్పుడు నిరంతర శిక్షణ, నైపుణ్యాల అభివృద్ధి, బాధ్యతాయుతమైన కృషి ద్వారానే పదోన్నతులు సాధ్యమవుతాయని, పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని, ఇకపై మరింత నిబద్ధతగా విధులు నిర్వర్తించాలని తెలియజేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# 12వ తేదీ అర్ధరాత్రి నుంచి మున్సిపాలిటీ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

## 3వ నిరసన కార్యక్రమం
## ఏపీ అంగన్వాడి యూనియన్
## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుసాల సుబ్బరావమ్మ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 15)

ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని ఏపీ అంగన్వాడి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుసాల సుబ్బరామ్మ డిమాండ్ చేశారు. స్థానిక ఒంగోలు మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఇంజనీరింగ్ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ ఫెడరేషన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుసాల సుబ్బరామ్మ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా జూలై 12వ తేదీన అర్ధరాత్రి నుండి విధులు బహిష్కరణ చేసి 3వ రోజు సమ్మె చేయటం తెలియజేశారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి అతి తక్కువ వేతనాలు తోటి చాలీచాలిక వేతనాలతోటి ఆర్థిక ఇబ్బందులతోటి విధులు నిర్వహిస్తున్నారు గత ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి సమ్మెని ఆపడం జరిగింది .గత ప్రభుత్వం సమ్మె కాలంలో ఒప్పందానికి జీవోలు ఇవ్వాలని మరియు ఇంజనీరింగ్ కార్మికులకి వేతనాలు పెంచాలని గత సంవత్సర కాలం నుండి ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది రాష్ట్రవ్యాప్తంగా అనేక దఫాలుగా అధికారుల్ని ప్రజాప్రతినిధుల్ని ఇంజనీర్ కార్మికులకు వేతనాలు పెంచాలని రాయబారాలు నడపడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం అధికారులు కాలయాపనతోటి నేటి కూడా వేతనాలు పెంచుతామని గాని స్పష్టమైన హామీ గాని చెప్పలేదు జీవో నెంబర్ 37 ప్రకారం



వేతనాలు ఇవ్వాలని కమాన్ పనికి సమానం అమలు చేయాలని షర్తులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని గత సంవత్సరం సమ్మె కాలంలో గత సమ్మె కాలంలో ఒప్పందంలోకి జీవోలు ఇవ్వాలని తదితరు డిమాండ్ల కోసం జరిగే సమ్మెని ఇంజనీరింగ్ కార్మికులందరూ పాల్గొని పిలుపునిచ్చారు ,ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెలోకి వెళ్తున్నారని తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ వెంటనే జోక్యం చేసుకొని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో అన్ని సిఐటి అనుబంధ సంఘాలన్నీ ప్రత్యక్ష ఆందోళనలకు దిగి పోరాటాన్ని ఉధృతి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగరం కార్యదర్శి టి.మహేష్ మున్సిపాలిటీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని వాళ్ల సమస్యలు పరిష్కారం చూపాలని కోరారే మున్సిపల్ ఇంజనీరింగ్ యూనియన్ నాయకులు కే వెంకట్రావు , మోహన్ రావు ,జాలయ్య , ప్రతాప్ ,నరసింహ ,శ్రీదేవి లక్ష్మీప్రసన్న, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనతో కూటమి ప్రభుత్వంలో ప్రతిఒక్కరికీ మేలు
## వినుకొండలో సుపరిపాలన కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 15)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచి ప్రజా పాలనతో ప్రతిఒక్కరికీ మేలు జరుగుతోందని, ఇంటింటికీ రాజకీయాలు, పార్టీలకు అతీతంగా పథకాలు అందుతున్నాయని చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. గత వైకాపా ప్రభుత్వం కనీస సౌకర్యాలు, పథకాలు అందించడంలో విఫలమైన చోటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే పాలన అద్భుతాలను ఆవిష్కరిస్తోందన్నారు. వినుకొండ పట్టణంలోని 27 వార్డు స్వీపర్ కాలనీలో సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారం కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజలతో ముచ్చటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సుపరిపాలన లక్ష్యాలు, వాటి అమలు తీరు గురించి వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదల ఆర్థిక భద్రత కోసం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు. 3 ఉచిత గ్యాస్ సిలిండర్లతోపాటు, ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమవుతుందని ప్రకటించారు. పింఛన్లు పెంపు, కొత్త పింఛన్ల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వినుకొండకు సంబంధించి. ప్రత్యేకంగా శాశ్వత మంచినీటి పథకం కోసం రూ.210 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. మంత్రి నారాయణ సహకారంతో మూడు చెరువులను అనుసంధానించి పెద్ద చెరువుగా మారుస్తామని, 3 నెలల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి 2.5 సంవత్సరాల్లో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇదే సందర్భంగా జగన్ నేతృత్వంలోని గత వైకాపాపై తీవ్ర విమర్శలు చేశారు. కొట్టండి, చంపండి" వంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇవి సమాజాన్ని వెనక్కి తీసుకెళ్లే అజ్ఞాన సంస్కృతి అని అభిప్రాయపడ్డారు. ప్రజల సంక్షేమం కోరి, బాధ్యతాయుతమైన మాటలు చెప్పాల్సిన నాయకులు, రెచ్చగొట్టే భాష ఉపయోగించడం బాధాకరమన్నారు. వారి మాటలు, చేతలకు తగినట్లే గత వైకాపా ప్రభుత్వంలో గంజాయి బ్యాచ్‌లు, అరాచక పాలన పెచ్చుమీరిందని విమర్శించారు. అందుకే చీకట్లో నుంచి వెలుగుకు దారితీసే చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తున్నారన్నారు జీవీ. ప్రతి అర్హుడికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది" అని చెప్పారు. వచ్చే మూడు నెలల్లో కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాల పంపిణీ వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# అక్కచెరువులో సుపరిపాలనలో తొలి అడుగు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 15)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు, యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ రసూల్ మహమ్మద్ అక్కచెరువు గ్రామం నందు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ మన టిడిపి యాప్‌లో వివరాలు అప్‌లోడ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు గొంటు కోటేశ్వరరావు, పోల పెద్ద నరసయ్య, వేల్పుల నాగేశ్వరరావు, గజ్జ కోటయ్య, పొదిలి 218 బూత్ కన్వీనర్ అంకిత మోహనరావు, షేక్ హుస్సేన్, బాలగాని నరసింహారావు, చేరెడ్డి సుధాకర్, తదితరులు పాల్గున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించిన ఎస్ఐ నరసింహారావు

### మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానా, జైలు శిక్ష



(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 15)

కంభం పట్టణంలో పలు చోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించిన కంభం ఎస్సై నరసింహారావు. కంభం పట్టణం మీదుగా ప్రయాణించే పలు ద్విచక్ర వాహనదారులను తన సిబ్బంది తో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపటం నేరమని నేరం రుజువు అయిన వారిపై కేసులు నమోదు చేస్తామని నేరం రుజువు అయితే జరిమానా జైలు శిక్ష రెండూ పడే అవకాశం ఉందని అలాగే వాహన దారులు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమని, అలాగే హెల్మెట్ లేని ప్రయాణం సరక్షితం కాదని వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సామంతపూడి విజయలక్ష్మికి ఘన సత్కారం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 15)

విశ్వబ్రహ్మణ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం పొదిలి పట్టణంలోని విరాట్‌నగర్‌లో గల వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆమెను ఘనంగా శాలువా, పూలమాలలతో సత్కరించారు. బుధవారం విజయవాడలో కనకదుర్గమ్మ అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, సారే సమర్పించే కార్యక్రమానికి ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం తరపున సంఘజిల్లా కోశాధికారి రాచర్ల శేఖర్, నాగలక్ష్మి దంపతులు వాటిని జిల్లా మహిళా సంఘ అధ్యక్షురాలు సామంతపూడి విజయలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాచర్ల బ్రహ్మం, సుబ్బులు దంపతులు, ఉప్పుటురి బ్రహ్మం, నాగమల్లేశ్వరి దంపతులు, సామంత పూడి బాలసుబ్రమణ్యం, దేవస్థాన పూజారి సామంతపూడి సుబ్బారావు, మహిళా నాయకురాలు దొడ్డేటిపల్లి లావణ్య, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితునికి శివశక్తి ఫౌండేషన్ ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 15)

వినుకొండ పట్టణం 29 వార్డ్ హనుమాన్ నగర్ ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాన్ని చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కుటుంబ ఆధ్వర్యంలోని శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆపన్న హస్తం అందించింది. ఇల్లు, ఆస్తులు బూడిదై నష్టపోయిన బాధితులకు ఆర్థిక సాయంతో పాటు జీవనాధారాన్ని కల్పించేందుకు అండగా నిలిచింది. హనుమాన్ నగర్ కు చెందిన టి. హరిబాబు కుటుంబం అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయింది. వారికి ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఫౌండేషన్ తరపున స్వయంగా సాయం చేశారు. వంట సామగ్రి, నిత్యావసర వస్తువులు, బియ్యం, దుస్తులతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, "అగ్నిప్రమాద బాధితులకు అండగా నిలవడం కనీస బాధ్యత అని..శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ద్వారా ఈ కుటుంబాలకు సాయం అందించడం జరిగిందన్నారు. కష్ట సమయంలో అండగా నిలిచిన జీవీ ఆంజనేయులు, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్‌కు బాధిత కుటుంబం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో మేనేజర్ రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబురావు జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 15)

రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి, బీ సీ సంఘాల్లో కార్యవర్గ సభ్యులుగా, మానవతా, మదర్ సేవా సమితి సభ్యునిగా అనేక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సేవా కార్యక్రమాలు చేస్తున్న కోమటిగుంట్ల బాబురావు జన్మదిన వేడుకలు మంగళవారం మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పూలమాలతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవా సమితి సభ్యులు గూడూరి అబ్రహం లింకన్, బొట్టు శీను, ఎల్ఐసి నారాయణ, జెరాక్స్ రవి, ఆర్ఎంపీ డాక్టర్‌లు పచ్చవ వెంకట చంద్రశేఖర్, ద్రోణాదుల చెంచులు, కంటూ గురువయ్య, చిరుకూరి చిన్న కాశయ్య, హనుమంతునిపాడు హెడ్మాస్టర్ బొప్పరాజు సుబ్బారావు, టీచర్ వేంపాటి నారాయణ, వెంకటేశ్వర్లు, గురు ప్రసాద్, పసుపులేటి అరుణోధర్, ఎస్ఎన్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం ఎస్సీ కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 15)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని భీమవరం గ్రామంలో మంగళవారం గ్రామ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా ప్రభుత్వ పథకాలు వివరించారు. మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని ప్రజలకు వివరించారు. తల్లికి వందనం, దీపం-2 పథకం కింద అర్హులైన వారికి ఏడాదికి మూడు సిలిండర్లు ఫ్రీగా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు జాజుల రవి, గ్రామ పార్టీ నాయకులు చలపతి పంతులు, కెవి. సుబ్బరాజు, కోటిరెడ్డి, చిడితోటి శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.